# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 274, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 18- డిసెంబర్ - 2024




## మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ప్రియాంకగాంధీ ఆందోళన

వారికి మద్దతుగా నిలవాలని స్లోగన్లు రాసి ఉన్న బ్యాగుతో పార్లమెంటుకు

మొన్న 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగుతో వచ్చిన ప్రియాంక

న్యూఢిల్లీ,: 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి పార్లమెంట్‌కు వచ్చి వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. ఆ మంటలు చల్లారకముందే మరో వివాదానికి కేంద్రబిందువు అయ్యారు. మిగతా 2లో..



## 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ, అదానీ ఔట్!

వ్యాపారాలతోపాటు వ్యక్తిగతంగానూ సవాళ్లు ఎదుర్కొన్న కుబేరులు

జులైలో 120 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద ఆ తర్వాత 100 బిలియన్ డాలర్లలోపునకు

అదానీ సంపదపై ప్రభావం చూపిన అమెరికా ఆరోపణలు

న్యూఢిల్లీ,: భారత కుబేరులు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ ఇద్దరూ వంద బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి బయటకు వచ్చేశారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద

## జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు.. జేపీసికి పంపుతామన్న అమిత్ షా




లోక్‌సభలో ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల బిల్లు కు తెలుగుదేశం పార్టీ మద్దతు

జమిలి నిర్వహణతో ఆ ఖర్చు తగ్గే ఛాన్సు ఉంది

ఢిల్లీ: లోక్‌సభలో ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల బిల్లు కు తెలుగుదేశం పార్టీ మద్దతు పలికింది. దేశవ్యాప్తంగా నిర్వహించే ఎన్నికల విధానం సరళీకృతం అవుతుందని

# పోలవరం ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళిక ఇది

- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రకటించిన సీఎం చంద్రబాబు
- పోలవరం ప్రాజెక్టు అథారిటీకి యాక్షన్ ప్లాన్ తెలియజేసినట్లు పేర్కొన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ బృందం త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు ఈ ప్రణాళిక వివరిస్తారన్న సీఎం చంద్రబాబు
- విదేశీ నిపుణుల బృందం, కేంద్ర జలసంఘంతో చర్చించిన తర్వాత తుది ప్రణాళిక ఖరారవుతుందన్న సీఎం చంద్రబాబు





అమరావతి,: పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి అధికారులు ఇచ్చిన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్)ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. ప్రధానంగా ఇందులో పోలవరం నిర్మాణాలను పూర్తి చేయడంపై లక్ష్యాలను నిర్దేశించారు. నిన్న పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఎం .. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. పోలవరం కార్యాచరణను అధికారులు ప్రకటించారని, ఈ కార్యాచరణ పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలియజేశామని తెలిపారు. జల వనరుల శాఖ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఢిల్లీ వెళ్లి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు ఈ ప్రణాళిక వివరిస్తారని తెలిపారు. విదేశీ నిపుణుల బృందం, కేంద్ర జలసంఘంతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకుంటారని తర్వాత తుది ప్రణాళిక ఖరారవుతుందని సీఎం తెలిపారు. ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం గ్యాప్ - 1 నిర్మాణాన్ని 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని, గ్యాప్ - 2 తో పాటు

## డొనాల్డ్ ట్రంప్ కు కోర్టులో చుక్కెదురు

హష్ మనీ కేసును కొట్టేయలేమన్న జడ్జి

ఇప్పటికే దోషిగా తేల్చిన న్యూయార్క్ కోర్టు

శిక్షను నిరవధికంగా వాయిదా వేసిన వైనం

న్యూఢిల్లీ,: అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు




## విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

లోకేశ్ ను కలిసిన శాంతి భర్త మోహన్




## ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి



- మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందజేత
- ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలి
- పట్టాలు పొందిన యువ వైద్యుల్లో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు

అమరావతి : ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యువ వైద్యులకు పిలుపునిచ్చారు. యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం మిగతా 2లో..

## ఆ ఇళ్లకు ఈఎంఐలు మీరు చెల్లిస్తారా..



మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం

కానీ 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం తమ వద్ద ఉంది

మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలి

## మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. కేసీఆర్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చేసింది



కొనసాగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం

ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం ధ్వజం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై మిగతా 2లో..

## అటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

# ఇటు మాజీ మంత్రి హరీష్ రావు

- హరీష్ రావు వర్సెస్ మల్లు భట్టి విక్రమార్క
- ప్రశ్నోత్తరాలు ప్రారంభంతోనే రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై వాడి వేడీ చర్చ
- గత ఏడాది 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాం
- అప్పులపై చర్చకు మేం సిద్ధమని తెలిపారు.
- మీలాగా మేము వెనక్కి పోమన్నాం
- రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఆర్బీఎం కింద తీసుకున్న రుణాలు రూ. 51 వేల 277 కోట్లు...మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లి సమావేశాల లో ప్రశ్నోత్తరాలు ప్రారంభంతోనే రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై వాడి వేడీ చర్చ మొదలైం. అటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇటు మాజీ మంత్రి హరీష్ రావు వాదనలతో అసెంబ్లీ దద్దరిల్లిం. సభలో బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన చేపట్టారు. డిప్యూటీ సీఎం నీ సభలోకి పిలవాలని డిమాండ్ చేశారు. అనంతరం అసెంబ్లీలో వచ్చిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. గత ఏడాది 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రశ్నోత్తరాల లో ఎలా ఉండాలి అనేది హరీష్ రావుకి తెలియదని అనుకుంట అని భట్టి విక్రమార్క అన్నారు. షార్ట్ డిస్కషన్లో లాగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అప్పులపై చర్చకు మేం సిద్ధమని తెలిపారు. మీలాగా మేము వెనక్కి పోమన్నారు. ప్రజల కోసం పని చేసే మాపై ప్రివిలేజ్ మోషన్ అంట అని మండిపడ్డారు. అధికారం పోయాకా.. అంత మర్చిపోయారని తెలిపారు. అలా శాసించడం ఏంటి అధ్యక్ష చైర్ నీ అని భట్టి మండిపడ్డారు. సభాపతి అంటే గౌరవం ఉండొద్దా? అన్నారు. బీఏసీ లో పదేళ్లు ఏం చేశారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకేం చర్చ చేయాలో స్పీకర్ కి ఇవ్వండి అని అప్పట్లో చెప్పే వారన్నారు. నిన్న మేము కూడా అదే చెప్పామన్నారు. స్పీకర్‌కిమీరు ఏంచర్చ చేయాలని అనుకుంటున్నారో ఇవ్వండి అని చెప్పామన్నారు. లేదు... అది కరెక్ట్ కాదు.. అని వాకౌట్ చేశారని గుర్తుచేశారు. పోచారం స్పీకర్ గా ఉన్నప్పుడు నిర్ణయం ఆయన చేసుకున్నారని తెలిపారు. మిగతా 2లో..

## కేటీఆర్ చేసిన తప్పుకు

# బెయిల్ కూడా రాదు

కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుంది

మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది

ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే మిగతా 2లో..

## మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి పార్లమెంట్‌కు వచ్చి వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. ఆ మంటలు చల్లారకముందే మరో వివాదానికి కేంద్రబిందువు అయ్యారు. పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడుల నేపథ్యంలో వారికి మద్దతుగా నిలవాలన్న స్లోగన్ రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి కనిపించారు. ప్రియాంక బ్యాగ్ స్ఫూర్తితో ఇతర ప్రతిపక్ష ఎంపీలు కూడా అలాంటి బ్యాగులనే ధరించి నిరసన తెలిపారు. సోమవారం ప్రియాంక లోక్‌సభ జీరో అవర్‌లో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దారుణాలపై గొంతెత్తాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ఢాకాతో దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరారు. ప్రియాంకగాంధీ వరుసగా పాలస్తీన్, బంగ్లాదేశ్ పేర్లతో కూడిన బ్యాగులు ధరించి పార్లమెంటుకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక బ్యాగ్ నిరసనలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. దేశంలోని సమస్యల కంటే విదేశాల్లోని ఆందోళనలకే ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపైనా ప్రియాంక స్పందించారు. తాను ఎలాంటి దుస్తులు ధరించాలో ఎవరు నిర్ణయిస్తారని ప్రశ్నించారు. తనకు నచ్చినవే ధరిస్తానని చెప్పుకొచ్చారు. తన ట్విట్టర్ హ్యాండిల్ చూస్తే ఈ విషయంలో తన వ్యాఖ్యలన్నీ ఇలాగే ఉండడాన్ని గమనిస్తారని పేర్కొన్నారు.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ, అదానీ ఔట్!

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:** భారత కుబేరులు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ ఇద్దరూ వంద బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి బయటకు వచ్చేశారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద విషయంలోనూ ఇద్దరూ సవాళ్లు ఎదుర్కోవడం వల్లే ఈ క్లబ్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది. అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. జులైలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో అంబానీ తన కుమారుడు అనంత్ వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి. ఇక, అదానీ విషయానికి వస్తే భారతీయ అధికారులకు ముడుపుల వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే, అమెరికా ఆరోపణలు, కేసులు, అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా ఆయన సంపద 100 బిలియన్ డాలర్ల లోపునకు పడిపోయింది.

## జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు.. జేపీసికి పంపుతామన్న అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ: లోక్‌సభలో ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల బిల్లు కు తెలుగుదేశం పార్టీ మద్దతు పలికింది. దేశవ్యాప్తంగా నిర్వహించే ఎన్నికల విధానం సరళీకృతం అవుతుందని టీడీపీ పేర్కొన్నది. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల నిర్వహణ ద్వారా ఖర్చు తగ్గుతుందన్నారు. ఓటర్ల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ ద్వారా సుమారు లక్ష కోట్లు ఖర్చు అవుతుందని, అయితే జమిలి నిర్వహణతో ఆ ఖర్చు తగ్గే ఛాన్సు ఉందన్నారు. ఏకనాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చింది. జమిలి బిల్లు కేంద్ర క్యాబినెట్ ముందు చర్చకు వచ్చిన సమయంలో.. ఆ బిల్లును పార్లమెంట్ స్థాయి సంఘానికి పంపాలని ప్రధాని మోదీ సూచన చేసినట్లు కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. బిల్లును ఉపసంహరించుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న సమయంలో.. కేంద్ర మంత్రి షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఐయూఎంఎల్ నేత ఈటీ మొహమ్మద్ బషీర్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్కే ప్రేమచంద్రన్.. బిల్లును వ్యతిరేకించారు.

## ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

అమరావతి : ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యువ వైద్యులకు పిలుపునిచ్చారు. యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయంగా ఉండాలని కోరారు. పట్టాలు పొందిన యువ వైద్యుల్లో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారనని, భారత మహిళలు, యువతులు అన్ని రంగాల్లో ఉన్నతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంపై దృష్టిని సారించాలని, ప్రాణాపాయాలు, యోగాసనాలు చేయాలన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి డాక్టర్ల సేవలు మరువలేనివని,ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్‌టెక్‌గా మారిపోయిందని అన్నారు. మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశముంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందని పేర్కొన్నారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు ఆయూష్, ప్రకాష్‌రావు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ కు కోర్టులో చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి



**న్యూఢిల్లీ,:** అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు న్యూయార్క్ కోర్టు భారీ షాకిచ్చింది. హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ ను దోషిగా తేల్చగా.. ఈ కేసు నుంచి రక్షణ కోరుతూ ట్రంప్ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసింది. అధ్యక్షులకు కేవలం అధికారిక చర్యలకు సంబంధించిన కేసుల్లోనే రక్షణ ఉంటుంది తప్ప ఇలాంటి కేసుల్లో కాదని స్పష్టం చేసింది. హష్ మనీ కేసును కొట్టేయలేమని జడ్జి జువాన్ మర్చన్ తేల్చిచెప్పారు. హష్ మనీ కేసులో ట్రంప్ పై విచారణ జరిపిన మన్ హట్టన్ కోర్టు నవంబర్ లో ఆయనను దోషిగా తేల్చింది. పోర్న్ స్టార్ కు డబ్బులు ఇచ్చిన విషయం నిజమేనని నిర్ధారించింది. అయితే, ఈ లోగా ఎన్నికలు జరగడం, ట్రంప్ గెలవడంతో కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్ కు శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది. ఈ క్రమంలోనే క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా అధ్యక్షుడికి రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు తాజాగా ఆయనకు రక్షణ కల్పించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఒకవేళ కోర్టు ఈ కేసును కొట్టివేయకుంటే శిక్ష అభియోగాలు ఎదుర్కొంటూ వైట్ హౌస్ లోకి అడుగుపెట్టే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు.

హష్ మనీ కేసు..

డొనాల్డ్ ట్రంప్ గతంలో స్టార్మీ డానియల్స్ అనే పోర్న్ స్టార్ తో సన్నిహితంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల సమయంలో స్టార్మీ డానియల్స్ నోరు విప్పకుండా ఉండేందుకు 1.30 లక్షల డాలర్లను ట్రంప్ ముట్టజెప్పారని ఆయన ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. దీనినే హష్ మనీ అంటున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సేకరించిన విరాళాల సొమ్మును ఇలా దుర్వినియోగం చేశారని, దీనికోసం తప్పుడు రికార్డులు సృష్టించారని ట్రంప్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు మొత్తం 34 అంశాల్లో ట్రంప్ పై నేరారోపణలు నమోదయ్యాయి.

## పోలవరం ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళిక ఇది

మొదటి పేజీ తరువాయి



ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం గ్యాప్ - 1 నిర్మాణాన్ని 2026 ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని, గ్యాప్ - 2 తో పాటు మిగతా పనులు 2027 డిసెంబర్ 31 నాటికి పూర్తవుతాయని అధికారులు షెడ్యూల్ పెట్టుకున్నప్పటికీ .. జులై నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు ఫిబ్రవరి 2027 నాటికి పూర్తి చేయగలమని అధికారులు షెడ్యూల్ పెట్టుకున్నప్పటికీ ..2026 జులై నాటికి పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. భూసేకరణ 16 వేల ఎకరాలకు పైగా ఉండగా, 2025 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. పోలవరం కుడి కాలువ పనులు ఏప్రిల్ 2026 నాటికి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన డయాఫ్రం వాల్ 2025 జనవరి నుంచి ప్రారంభమై 2026 ఫిబ్రవరి నాటికి పూర్తవుతుందని అంచనాతో ఉన్నప్పటికీ 2025 డిసెంబర్ నాటికే పూర్తి చేయాలని ఆదేశించారు. 2026 ఆగస్టు నాటికి ఈసీఆర్ఎఫ్ డ్యామ్ కొంత మేర పూర్తవుతుంది కాబట్టి కాఫర్ డ్యాం వద్ద నీరు నిలువ చేసి గ్రావిటీ ద్వారా కుడి, ఎడమ కాలువల ద్వారా నీరు ఇచ్చే ప్రయత్నాలు చేయాలని సీఎం సూచించారు.

## విజయసాయిరెడ్డికి డీఎన్ఏ టెస్ట్ నిర్వహించండి.. నా బిడ్డకు తండ్రి ఎవరో తేల్చండి

మొదటి పేజీ తరువాయి




**అమరావతి,:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి... నా భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## అటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇటు మాజీ మంత్రి హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి



స్పీకర్‌కిమీరు ఏంచర్య చేయాలని అనుకుంటున్నారో ఇవ్వండి అని చెప్పామన్నారు. లేదు... అది కరెక్ట్ కాదు.. అని వాకౌట్ చేశారని గుర్తుచేశారు. పోచారం స్పీకర్ గా ఉన్నప్పుడు నిర్ణయం ఆయన చేసుకున్నారని తెలిపారు. కానీ గడ్డం ప్రసాద్ చెప్పింది మాత్రం లేదు.. మేము వినం అంటున్నారని భట్టి తెలిపారు. పోచారంకి ఒక గౌరవం... స్పీకర్ గా ప్రసాద్ కుమార్ కి ఇచ్చే గౌరవం ఇదా..? అని ప్రశ్నించారు. ఇదేం పద్ధతి? అని మండిపడ్డారు. మీరు శాసించినట్టు సభ నడవదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష కోట్ల అప్పు చేయలేదు.. రూ.52 వేల కోట్లు అప్పు చేశామన్నారు. అప్పులకు 65 వేల కోట్లు కట్టామన్నారు. రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టారన్నారు. అప్పులు కడుతూ.... పెండింగ్ బిల్లులు చెల్లిస్తూ పోతున్నామన్నారు. రూ.40 వేల కోట్లలో 14 వేల కోట్లు చెల్లించామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వాళ్ళు దీన్ని తప్పు పట్టరని తెలిపారు. ధాన్యం కొన్న మూడు రోజులకే డబ్బులు ఇస్తున్నామని తెలిపారు. మీ మోకానికి పదేళ్లలో ఎప్పుడైనా ఇచ్చారా..? అని మండిపడ్డారు. బోనస్ కూడా సన్నాలకి ఇస్తున్నామన్నారు. మ నియోజక వర్గం లో చిట్టిబాబు అనే రైతు నాకు మేసేజ్ పెట్టారు...బోనస్ నాకు వచ్చిం... మంచి జరిగిం అని భట్టి తెలిపారు. హరీష్ రావు మాటలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అప్పులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు శాసనసభలో ఘాటుగా స్పంంచారు. ఏడాకి రూ.52 వేల కోట్లు మాత్రమే రుణం తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఆర్బీఎం కింద తీసుకున్న రుణాలు రూ. 51 వేల 277 కోట్లు. ఈ ఉదయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ కూడా తీసుకున్నాను. ఇవాళ కలిపితే మరో రూ.3 వేల కోట్లు. అంటే రూ. ఎస్ఆర్బీఎం కింద 55, 277 కోట్లు తీసుకున్నారు. రూ.61,991 కోట్లు కార్పొరేషన్ హామీల కింద తీసుకోగా మరో రూ. 10,099 కోట్లు హామీలు లేకుండానే తీసుకున్నారు. మొత్తంగాఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ. 1,27,208 కోట్లు.. ఇలాగే కొనసాగితే 5 ఏళ్లలో రుణం రూ.6,36,040 కోట్లు అని హరీష్ రావు తెలిపారు.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

మొదటి పేజీ తరువాయి



కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు. అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

## ఆ ఇళ్లకు ఈఎంఐలు మీరు చెల్లిస్తారా..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్, : మూసీ నది అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించడం వాస్తవం కాదా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. మూసి నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోందని.. కానీ 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం తమ వద్ద ఉందన్నారు. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈరోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించిందని సూటిగా ప్రశ్నించారు. మూసి కోసం రూ 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అడిగారని అన్నారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే... ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతామని స్పష్టం చేశారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని.. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని స్పష్టమవుతోందన్నారు. ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని.. ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా అంటూ ఎమ్మెల్సీ కవిత మండలిలో ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు.

## మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. కేసీఆర్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చేసింది

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. విపక్ష సభ్యులు సభకు, సభాపతికి కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. సభలో ఎవరైనా సరే.. రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని తెలిపారు. గత పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా? అంటూ ఆయన చురకలంటించారు. గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడు తాము పాటించాలి కదా అని డిప్యూటీ సీఎం సెటైర్లు వేశారు.

## సోషల్ మీడియానే తట్టుకోలేని రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా?

### కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్న కేటీఆర్

### 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్

### రేవంత్ రెడ్డికి ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారన్న కేటీఆర్



హైదరాబాద్, : బీఆర్ఎస్ సోషల్ మీడియా బృందాన్నే తట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఈ హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వంద శాతం రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్ చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని నిరూపించాలన్నారు. రూ.12 వేల కోట్లకు మించి రైతు రుణమాఫీ కాలేదన్నారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి 35 రోజులు అవుతోందన్నారు. పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డికి ఓటేసి గెలిపించినందుకు కొడంగల్ నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎవరూ సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




మంగళగిరి : ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం జరిగింది. దీనికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు డిగ్రీలు, పోస్టు డాక్టోరల్ సర్టిఫికెట్స్ కోర్స్ పూర్తి చేసిన మరో నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ.. "ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం ఇది. ప్రతి సంవత్సరం నిర్వహించాలి. పానకాల స్వామికి నా ప్రార్ధన.. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి.యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి.యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరం. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలి.మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తాను.ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం.ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతీ రోగికీ సేవలందించాలి.. ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి.యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలి" అని అన్నారు.

చంద్రబాబు మాట్లాడుతూ

అనంతరం రాష్ట్ర సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం ఇది.ప్రతి సంవత్సరం నిర్వహించాలి.కాన్వకేషన్ మీకు ఒక గుర్తింపు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాధారణ మహిళ, గిరిజన మహిళగా భారత ప్రథమ మహిళ అయ్యారు. ఉపాధ్యాయినిగా అంచెలంచెలుగా రాష్ట్రపతి అయ్యారు 'అని చంద్రబాబు అన్నారు.

## తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో డెయిరీ సహకార యోజన పథకం వివరాలు తెలుపండి




ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : పాడి పరిశ్రమ సమస్యలను పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లిన తిరుపతి ఎంపీ డా.గురుమూర్తితిరుపతి పార్లమెంటు సభ్యులు డా. మద్దిల గురుమూర్తి నియోజకవర్గంలోని పాడి రైతుల సమస్యల గూర్చి పార్లమెంటులో ప్రస్తావించారు. తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో గత మూడేళ్లలో డెయిరీ సహకార యోజన కింద చేపట్టిన కార్యక్రమాల వివరాలు, ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న పాల సహకార సంఘాలు లేదా రైతు సంఘాల సంఖ్య ఎంత, ఈ పథకం కింద నియోజకవర్గంలో కేటాయించబడిన, మంజూరు చేయబడిన, వినియోగించబడిన మొత్తం నిధులు వివరాలు, ఈ ప్రాంతంలో డెయిరీ మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌ను మెరుగుపరచడానికి తీసుకుంటున్న చర్యలు తెలపాలని కోరారు. అలాగే తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అయినటువంటి క్రెడిట్ యాక్సెస్, ఆధునిక సాంకేతికత, మార్కెట్ అనుసంధానం వంటివి కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా అలా అయితే, ఈ సమస్యలను పరిష్కరించి నియోజకవర్గంలోని పాడి రైతులను ఆదుకునేందుకు డెయిరీ సహకార యోజన కింద తీసుకున్న చర్యల వివరాలు తెలుపగలరు అంటూ తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా సమాధానం ఇస్తూ భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ సి డి సి) ద్వారా వివిధ పథకాలతో దేశవ్యాప్తంగా పాడి పరిశ్రమల ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. అలాగే వివిధ సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఎన్.సి.డి.సి డెయిరీ సహకార పథకం కింద లబ్దిపొందిన డెయిరీ సహకార సంఘాల వివరాలు తెలియజేస్తూ దేశ వ్యాప్తంగా 19885 పాడి సహకార సంఘాలు లబ్ది పొందాయని రూ. 145.81 కోట్లు ఈ సహకార సంఘాలకు పంపిణీ చేయబడినధని తెలిపారు. ఇందులో గుజరాత్ రాష్ట్రంలో పాడి సహకార సంఘాలు మొత్తం 9420 కాగా రూ. 27.16 కోట్లు, తెలంగాణ రాష్ట్రం రాష్ట్రంలో పాడి సహకార సంఘాలు మొత్తం 3018 కాగా రూ. 51.93 కోట్లు లబ్ది పొందాయని తెలిపారు.తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన ఏ డెయిరీ సహకార సంస్థ కూడా డైరీ సహకార్ పథకం కింద రుణం కోసం ఎన్.సి.డి.సికి దరఖాస్తు చేయనందున తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదని సమాధానంగా తెలిపారు.

## గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు ....



ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్): గుంటూరు జిల్లా మంగళగిరి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొని మంగళవారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి భారత వాయుసేన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ హకీంపేట



ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కు బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయం వద్ద అధికారులు వీడ్కోలు పలికారు.వీడ్కోలు పలికిన వారిలోరాష్ట్ర గవర్నర్ గౌరవనీయ అబ్దుల్ నజీర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ, ఐసిడిఎస్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిజిపి సిహెచ్. ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సిసి లెఫ్టినెంట్ కన్నల్ జే. మహేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉన్నారు.

## హైడ్రింగ్ ..కె.వి.ఆర్ . కళాశాల విశ్రాంత అధ్యాపకుల సంఘం ఏర్పాటు




ఏపీ స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : ఎన్టీఆర్ జిల్లానందిగామ.ది:17-12-2024నస్థానిక కే.వి.ఆర్.కళాశాలలో పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా విశ్రాంత అధ్యాపకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆర్.సి.టి.ఏ.రాష్ట్రశాఖకు అనుబంధంగా నందిగామ ఉపఖజానా కార్యాలయం లో పెన్షన్ దారులైన కే.వి.ఆర్.కళాశాలవిశ్రాంత అధ్యాపకులసంఘంరూపకల్పన జరిగింది.ఈ సంఘానికి అధ్యక్షులుగా డాక్టర్ వి.దానయ్యను,ఉపాధ్యక్షులుగా ఎన్.సుబ్బారావును, కార్యదర్శిగా డాక్టర్ లగడపాటి సంగయ్య ను కోశాధికారిగా వాకా ఆంజనేయులును ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.కార్యదర్శిసంగయ్యమాట్లాడుతూ ఇప్పుడు మనమందరం పెన్షన్లు తీసుకోవటానికి కారకులైన స్వర్గీయ డి.ఎస్.నకారాకు, పెన్షన్లు యాజమాన్యాలు ఇచ్చే దానం కాదని వారి స్థిరమైన హక్కని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు బి.ఏ.దేశాయ్ బెంచిలో ఉన్నన్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వారి సేవలను సంస్మరించారు.ఈ సందర్భంగా ఉపఖజానాధికారి కాకాని నాగేశ్వరరావు,ఉపాధికారి శ్రీమతి భార్గవికి సభ్యులు సన్మానం చేశారు.సభ్యులు వారికి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు.ఈ సభలో డాక్టర్ డి.కృష్ణమూర్తి,బి.రఘునాయుడు, తుర్లపాటి కోటేశ్వరరావు,సి.యస్.శర్మ, వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్,కె.నాగయ్యతదితరులుమాట్లాడారు.పెన్షనర్ల సమస్యలను ఉపఖజానా అధికారులు, సిబ్బందిచక్కగా పరిష్కరిస్తున్నారని డి.రామమోహనరావు,ఎన్.ఎస్.ప్రసాదు,బి.విజరకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం ఏర్పాటును,ఎన్నికైన ప్రతినిధులను ఉపఖజానాధికారి,ఉపాధికారి అభినందించారు.సమస్యల పరిష్కారం లో తమ సహకారం ఎల్లవేళలా పూర్తిగా ఉంటుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాయప్పకు, కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు బాబూరావు మరియు యు.వి.గుప్తా,వి.యస్.ఆర్.క.ప్రసాదులకు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ పెన్షనర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాసరావు, (శుభోదయం న్యూస్):బొబ్బిలి కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



బేబీనాయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ప్రతినెలా ఒకటవ తారీఖున పెన్షను అందిస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికై తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.. 75ఏళు దాటిన పెన్షనర్లను ఎమ్మెల్యే బేబీనాయన సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగులు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ రౌతు రామ్మూర్తి నాయుడు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి సత్యనారాయణ , లచ్చుపతుల జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు..!!

## మోటార్ల ద్వారా లిఫ్ట్ చేసి కుడి కాలువకు పంపించి రైతాంగాన్ని ఆదుకోవాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): గేటు మరమ్మత్తులు చేసేదాకా, ప్రాజెక్టు రైతాంగానికి సాగునీరు అందించాలంటే,100 హార్స్ పవర్ 4 మోటార్లు పెట్టి లిఫ్ట్ ద్వారా కాలు ఒక నీళ్లు వదిలి ప్రాజెక్టు రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ అధ్యక్షులు పి.శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు రోజుల నుండి నీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలకు అండగా, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నాడు, నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గం నాయకులు విరిగిపోయిన గేట్లను పరిశీలించి,రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా చినపవని,సాయి పేట,కొత్తపేట,పెద్దపవని గ్రామాల రైతులతో మాట్లాడారు.ప్రతి సంవత్సరం తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడి పంటలు పండక,నానా ఇబ్బందులు పడ్డామని,కానీ ఈ సంవత్సరం వర్షాలు పుష్కలంగా పడి 20 అడుగుల నీళ్లు ఉన్నప్పటికీ, అధికారుల నిర్వహణ లోపం వలన చుక్క నీరు బయటకి రాని పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఎదుట రైతులు వాపోయారు.లక్షల రూపాయలు ఖర్చుపెట్టి,వరి నారుమళ్లు పెట్టామని,వేల ఎకరాలు దుక్కులు దున్ని , పైర్లు వేయటానికి సిద్ధంగా ఉన్నామని, కానీ ఆచరణ లోకి వచ్చేసరికి,నీరు రాని కారణంగా నార్లు మళ్ళు ఎండిపోయాయని,దుక్కులు కూడా ఎండిపోతు న్నాయని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి శ్రీరాములు మాట్లాడుతూ అధికారులు ముందుగానే, జాగ్రత్తలు తీసుకొని ఉంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదని ఇది నిర్వహణ లోపమేనని ఆయన అన్నారు.గత ప్రభుత్వం వైఫల్యం వల్ల ఇది జరిగిందని టిడిపి చెబుతుంది,నిజమే గత వైఫల్యం వల్ల వాళ్ళని కాదని,మిమ్ములను గెలిపించారు,ప్రస్తుతం దీనికి మీరు బాధ్యత వహించాలి. ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకోవడం మాని,రాళ్ళ పాడు ప్రాజెక్టు రైతాంగం కోసం పాటుపడాలని,శ్రీరాములు హితవు పలికారు.గేట్లు ఎత్తడం కోసం నిపుణులైన వారిని రాష్ట్రంలో ఎక్కడ ఉన్న రప్పించి మరమ్మత్తులు చేపట్టాలని,అప్పటిదాకా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా,నీరు అందించాలని, ఇప్పుడు వస్తున్న నీరు 100 క్యూసిక్కులు ఏమాత్రం కూడా సరిపోవని,యుద్ధ ప్రాతిపదికపై రాళ్లపాడు రైతాంగానికి నీరు అందించడం కోసం ప్రభుత్వం అధికారులు కదిలి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు జి వి బి కుమార్,ఎస్ డి గౌస్ బాషా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దువ్వూరి జాను, రైతు సంఘం నాయకులు డిఎం రాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## " డిస్ట్రిబ్యూటరీకమిటీచైర్మన్" గామళ్లీ మధుబాబు



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : కావలిని యోజకవర్గంపరిధిలోని 0 నుండి 33కిలోమీటర్లవరకు ఉన్న కావలికాలువరీచ్1 డిస్ట్రిబ్యూటరీ కమిటీచైర్మన్ గా మళ్లీమధుబాబునాయుడు ఏకగ్రీవంగాఎన్నికయ్యాడు. ఇటీవల జరిగినసాగునీటిసంఘాలఎన్నికలలో కావలికాలవకిందఉన్న తలమంచిమేజరుకాలువ, ఎస్ వి పి ఎం1, ఎస్ వి పి ఎం 2,






చామాదల1, దామవరంమైనరుకాలువల సాగునీటిసంఘాల అధ్యక్షులుగాఎంపికైన కండ్లగుంటమధుబాబునాయుడు, పులిసీనయ్య, ఎర్రంవెంకటేశ్వర్ల రెడ్డి, పేరంవెంకటేశ్వర్లురెడ్డి, ఎన్నాబత్తినరమణయ్య మంగళవారంబోగోలుమండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోఎన్నికల అధికారులుఏర్పాటుచేసిన సర్వసభ్యసమావేశంలో మధుబాబునుఅధ్యక్షునిగా, పులిసీనయ్యనుఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. మధు బాబు 2003 నుండి 2013 వరకు సోమశిలప్రాజెక్టుకమిటీచైర్మన్ గా 2014నుండి2019వరకు డిస్ట్రిబ్యూటరీకమిటీచైర్మన్ గా గతంలోపనిచేసిఉన్నాడు. తిరిగి మరల2024లోడిస్ట్రిబ్యూటరీ కమిటీచైర్మన్ గాఎంపికకావడం పట్లబోగోలు మండలంలోని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. స్వయంగావచ్చిఆయనకు అభినందనలుతెలిపారు. పై కార్యక్రమంలోఎన్నికలనోడల్ అధికారి,తలమంచిమేజర్ కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ, ఎన్నికలఅధికారి,పర్యావరణశాఖ ఇంజనీర్ అశోక్ కుమార్, సహాయ ఎన్నికలఅధికారి, చేజర్లతాసిల్దార్ మురళి, బోగోలుమండలం తెలుగుదేశంనాయకులు చిలకపాటివెంకటేశ్వర్లు,గనిపినేని నాగరాజు, నాగులవరంసర్పంచ్ రేగలగడ్డరామారావు, మాజీ సర్పంచ్ గణేశంరమేష్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## : భూ, సమస్యలు పరిష్కరించండి తాసిల్దార్ కు వినతి రైతులు ఫిర్యాదు



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): రెవిన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు రెవిన్యూ సదస్సులో ఫిర్యాదు చేశారు. మండలంలోని పి కొత్తపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించాలని పలు భూ అక్రమలపై రైతులు అర్జీలు సమర్పించారు సర్వేనెంబర్ 48/2 విస్తీర్ణం,0,35 సెంట్లు పట్టా భూమి లో 8 సెంటు భూ,అక్రమ కొంతమంది చేశారని నా పొలాన్ని సర్వే చేసి భూ అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహిళ రైతు సామ్రాజ్య లక్ష్మి ఫిర్యాదు చేశారు డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ రైతుల ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీకి సమస్య పరిష్కారం చేస్తామని లీగల్ గా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడవని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తాసిల్దార్ మాధవి లత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సర్వేయర్, సుదర్శన్, వీఆర్వో గంగన్న, వీఆర్ఏలు రైతులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నలంద విద్యార్థులు



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో శ్రీ నలంద పాఠశాల కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ (ఖురాష్) కుస్తీ పోటీలలో అండర్ 17 విభాగంలో పదో తరగతి కి చెందిన బాలుగారి శ్రీ శశాంక్, 9వ తరగతికి చెందిన షేక్ మొహమ్మద్ ఫాజిల్ అను ఇద్దరు విద్యార్థులు జాతియ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వారు తెలిపారు. ఈ ఇరువురిని మండల విద్యాశాఖ అధికారిని ఆవుల అరుణ అభినందించారు. అలాగే వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మీ తల్లిదండ్రులకు, మండలానికి, జిల్లా కు మంచి పేరు తేవాలని వారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక రావడం అభినందనీయమన్నారు. అలాగే ఈ జాతీయ స్థాయి పోటీలు జనవరి 2 వ తేదీ నుండి 6 తేదీ వరకు చతిస్గడ్ రాష్ట్రంలోని రాయిపూర్ లో జరిగే పోటీలలో వీరు పాల్గొంటున్నారని వారు తెలిపారు. జాతీయస్థాయి కి ఎన్నిక కావడం పై శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటేష్ లను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. అలాగే ఆ ఇరువురి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారని వారు తెలిపారు.

## 10 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

### ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న ఇంచార్జ్ తహసిల్దార్ మాధవీ లత




సిద్దవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):మండలంలోని,టక్కోలు పెన్నానది నుండి ఇసుకను అక్రమంగా కడప తరలిస్తున్న 10 ట్రాక్టర్లను మంగళవారం మండల ఇన్చార్జి తహసిల్దార్ మాధవిలత అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ మాట్లాడుతూ,వివిధ ప్రాంతాల్లోని పెన్నానది నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు రైతులు నుండి ఫిర్యాదులు రావడంతో టక్కోలు పెన్నా నదిలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టామన్నారు.అక్రమంగా కడపకు రవాణా చేస్తున్న 10 ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు అప్పగించామన్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా పెన్నా నది నుండి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ స్థానిక పోలీసులు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం నీటి డి.సి అధ్యక్షులు నియామకం



సంతమాగులూరు: (శుభోదయం న్యూస్) : మండలంలో ఇటీవల నిర్వహించిన నీటి సంఘం ఎన్నికల్లో భాగంగ మండలం నీటి సంఘం డిసి అధ్యక్షులుగా అడివి పాలెం గ్రామానికి చెందిన కామాను శ్రీనివాసరావును, ఉపాధ్యక్షుడిగా వల్లెం నాసరయ్య లను నియమిస్తూ ఉత్తర్వులను అధికారులు మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ నీటి సంఘం ద్వారా వచ్చేటువంటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారిని నాయకులు వాసిరెడ్డి మాజీ ఎంపీపీ సన్నిబోయిన కొండలు పలువురు సన్మానించారు.

## గ్రామ సభలతో సమస్యలు సత్వర పరిష్కారం



సంతమాగులూరు: (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ ప్రతిష్టాత్మక చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు మంగళవారం సంతమగులూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవిబాబు మాట్లాడుతూ రెవిన్యూ పరంగా ఉన్నటువంటి సమస్యలను ఈ గ్రామసభల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. గ్రామ సభలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలమంద ప్రత్యేక అధికారి మక్కన రమేష్ డిటి రాఘవరావు ఈవో కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఊరినే దోచిన ఇల్లరికం అల్లుడు రామయ్య ....




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం మండలం గుర్రపుశాల గ్రామంలో విచిత్ర దొంగతనాన్ని బయట పెట్టిన పోలీసులు...పిల్లను ఇచ్చి పెళ్లి చేసిన ఊరికే కన్నం వేసిన దొంగ అల్లుడు.. విడానికి విచిత్రంగా ఉన్న అల్లుడే దొంగగా మారి 12 ఇళ్లల్లో దొంగతనం చేసి పోలీసులకు దొరికి కటకటాలను లెక్క పెడుతున్నాడు ముండ్ల రాయమ్య అనే దొంగ అల్లుడు.. గత నెలలో గుర్రపుశాల గ్రామస్తులు కొందరు పనులకోసం ఇళ్ళవాకిలి వదలి వేరే రాష్ట్రానికి వలసవెళ్లారు.అదేగ్రామానికి చెందిన పాలెంలో ఓ కుటుంబం పిల్లను ఇచ్చి పెళ్లి చేసి అల్లుడు అయిన ముండ్ల రామయ్యను తమ దగ్గరే ఇళ్ళరికం పెట్టుకున్నారు. అత్తరింటి అల్లుడయిన రామయ్య పని పాట లేకుండగా బలాదూరుగా తిరుగుతూ చెడు వ్యసానాలకు బానిసగా మారి క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ కాలం గడుపుతున్నాడు , గ్రామంలోని పాలెం లో పనులకోసం ఇళ్ళకు తాళాలు వేసుకొని వలసలకు వెళ్లి కుటుంబాలను గమనించిన రామయ్య పథకం రచించుకొని రోజుకు మూడు ఇళ్లు టార్గెట్ గా పెట్టుకొని దోచుకోవాడం మొదలు పెట్టాడు , ఈ విధంగా ఎవరికి అనుమానం రాకుండగా వారంరోజుల్లో 12 ఇళ్లల్లో చోరికి పాల్పడ్డాడు , ఇలా వారంరోజుల్లో 12 ఇళ్ళలో 6లక్షల 74 వేల రూపాయలు దొంగ తనం చేసి దర్జాగా తెలంగాణ రాష్ట్రానికి మాకం మార్చి హైదరాబాదులో జల్సాలు చేయడం మొదలెట్టాడు. గ్రామంలో కొన్ని ఇళ్లకు తాళాలు పగలగొట్టి ఉండడం చూసిన స్థానికులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఈఘటనపై ఎస్సై చౌడయ్య గుర్రపుశాల గ్రామం పోయి అక్కడ దొంగతనాలు జరిగిన ఇళ్లను పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ దొంగతనం పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసిన పోలీసులకు అశ్చర్యకరం కలిగించే నిజం బయటపడింది , ఆ గ్రామం ఆ కుటుంబ ఇల్లరికం అల్లుడే దొంగ అని తేలడంతో అల్లుడు రామయ్య పై నిఘావేసి హైదరాబాద్ లో ఉన్నాడనే విషయం ఆరాతీసి వలపన్ని పట్టుకొని యర్రగొండపాలెం పోలీసు స్టేషనులో మీడియ ముందు ప్రవేశ పెట్టారు ....: ముద్దాయి ముండ్ల రామయ్య ను కోర్టులో హాజరు పరిచి రికవరీ చేసిన 6లక్షల 74వేల రూపాయల నగదును కోర్టు ద్వారా బాధితులకు అందజేస్తామని సీఐ ప్రభాకర్ రావు మీడియాకు టెలిపారు. ఊరి అల్లుడే దొంగ అని తెలియడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు.



## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను శ్రీకారం చుట్టినది టిడిపి నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) :మంగళవారం ఉదయము పామూరు మండలం ఇన్నిమెర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ఇనిమేర్ల గ్రామ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలు తెలుసుకొని తాసిల్దార్ వివరించారు ఈ సందర్భంగా నల్లబోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రభుత్వ రెవెన్యూ సదస్సులను శ్రీకారం చుట్టిందని తెలిపారుఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అడుసుమల్లి ప్రభాకర్ గుంటిపల్లి శ్రీను తడికమల సుబ్బారావు పంచాయతీ సెక్రటరీ నాగేశ్వరరావు మరియు పంచాయతీ సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు రెడ్డి మృతి చాలా బాధాకరం. కదిరి పార్థసారథి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : సిఎస్ పురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు పాలకొల్లు వెంకటేశ్వర్లు రెడ్డి మృతి చాలా బాధాకరమని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెడ్ కదిరి పార్థసారథి అన్నారు వెంకటేశ్వరరెడ్డి సోమవారం గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కదిరి పార్థసారథి మంగళవారం వెంకటేశ్వర్లు రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు వారి కుటుంబాన్ని సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు .

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు పంతగాని వెంకటేశ్వర్లు కు సన్మానం




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- మూలగుంటపాడు పంచాయతీ పరిధిలో అభ్యుదయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ ట్రస్ట్ కార్యాలయంలో ఈరోజు ట్రస్ట్ అధ్యక్షులు ఎస్.ఈశ్వరయ్య, కార్యదర్శి జెట్టి సూర్యచంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ హరిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు జీవితంలో ఎక్కువకాలం ప్రభుత్వానికి సేవలందించి, ప్రభుత్వ ఆర్థిక పురోగతిలో పాల్పంచుకున్నారని, అదేవిధంగా దేశ ప్రగతికి,ఆర్థిక విధానాలకు అనుగుణంగా సుస్థిర పరిపాలన అందించుటలో తమ వంతు బాధ్యత వహించారని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా పెన్షన్ మీదే ఆధారపడి బ్రతుకుతున్న పెన్షనర్స్ కు సకాలంలో పెన్షన్ అందేలా చూడాలని అన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో న్యాయ సేవా సహాయకునిగా సేవలందిస్తూ, సుదీర్ఘకాలంగా చిన్నారులు, వయోవృద్ధులు మరియు పోషకాహార లోపం ఉన్న గిరిజన గర్భిణీ స్త్రీలు, చిన్నారుల కొరకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఇటీవల హైకోర్టు న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ అయిన పంతగాని వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించారు.అదేవిధంగా వయోజనులకు ఆర్థిక లావాదేవీలలో త్వరతగతిన సేవలందిస్తున్న మూలగుంటపాడు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ డి.రామ సుమంత్ ను సన్మానించారు.కార్యక్రమానికి టి రామ్మూర్తి అధ్యక్షత వహించగా, విశ్రాంత ఉద్యోగులు ఆర్ వి వెంకటేశ్వర్లు, చెంచురామిరెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల కొరత ఎమ్మెల్యే ఉగ్ర అన్న దృష్టికి తీసుకెళ్లిన..... టిడిపి నాయకులు మెంట నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి స్థానిక పామూరు పట్టణంలోని ఆకుల వీధిలోని విద్యుత్ స్తంభాలు పడిపోయే విధంగా ఉన్నాయని ఆయన తెలియజేయగా సానుకూలంగా స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాలు మార్చాలనీ విద్యుత్ శాఖ ఏఈ జిలానీకి చెప్పారు వారు మంగళవారం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్మెన్ కాలేషా టిడిపి నాయకులు బండ్ల నారాయణ సోమిశెట్టి శ్రీనివాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన బస్సులు! కనికరం లేని విద్య సంస్థలు?

# ప్రమాదపు అంచున విద్యార్థులు!

### తనిఖీలు మమ అనిపిస్తున్న అధికారులు
### చోద్యం చూస్తోన్న రవాణా శాఖ?
### నిర్లక్ష్యపు విద్యాశాఖ అధికారులపై "శుభోదయం" ప్రత్యేక కథనం




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): కాలం చెల్లిన బస్సులతో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల యాజమాన్యాలు కనికరం లేకుండా విద్యార్థులను రవాణా చేస్తోన్నారు. పలుమార్లు మండల విద్యాశాఖకు ఫిర్యాదు చేసిన చర్యలు మమ అనిపించి రేపటి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోన్నారు. గతంలో కొన్ని పత్రికలు, మీడియా ఛానళ్లు తెలియపరిచే ప్రయత్నం చేసిన అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరం. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ స్కూళ్లు మరియు కాలేజీలకు వెళ్లే బస్సులు లైసెన్సులు లేని డ్రైవర్లతో, సైలెన్సర్లు విరిగిపోయి, ఫిట్నెస్ లు అయిపోయి రోడ్లపై దర్శనమిస్తున్నాయి. చర్యలు తీసుకునే అధికారి లేకపోవడంతో విపరీతమైన వేగంతో ప్రమాదపు అంచున విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమ బిడ్డల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని స్కూళ్లకు, కాలేజీలకు పంపుతున్నారు. ఉన్నత చదువుల కోసం లక్షల రూపాయల ఖర్చు చేసి స్కూళ్లకు, కాలేజీలకు పంపుతుంటే రవాణా శాఖ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తమ బిడ్డల ప్రాణాలకు రక్షణ కరువైంది. బాధ్యత వహించాల్సిన రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ సింగరాయకొండలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. విద్యావంతులు ఒకరిద్దరూ ప్రశ్నిస్తే విద్యాశాఖ, ట్రాన్స్పోర్ట్ యంత్రాంగం చర్యలు మమ అనిపించి వెళుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు మాత్రం ఏ పాపం ఎరుగని చిన్న బిడ్డలకు ఏదైనా ప్రమాదం వాటిల్లితే దిక్కెవరంటు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి నిర్లక్ష్యపు ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పేదల దేవాలయ భూములను ఆక్రమణకు గురి చేసింది గత వైసిపి ప్రభుత్వమే! - మంత్రి డోల

### ప్రకాశం జిల్లాలో 18,240 ఎకరాలు ఫ్రీ హోల్డ్ చేసినట్టు అధికారులు నిగ్గ తేల్చారు.



టంగుటూరు, మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : పేదల దేవాలయ భూములను ఆక్రమణలకు గురి చేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో 18,240 ఎకరాల పేదల దేవాలయ భూములను ఫ్రీ హోల్డ్ చేసినట్లు అధికారులు నిగ్గ తేల్చారన్నారు. మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వ




హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా భూములను ఆక్రమించి నిషేధిత జాబితాలో చేర్చడం ఫ్రీ హోల్డ్ చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ ద్వారా భూములను రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగిన జాబితాలో ప్రకాశం జిల్లా 3వ స్థానంలో ఉందని ఇది చాలా బాధాకరమైన దురదృష్టకరమైన విషయమన్నారు. హద్దురాళ్ల హద్దులను మార్చివేసి వేలాది కోట్ల ప్రజాధనాన్ని గత వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందన్నారు. జనవరి మొదటి వారంలో కొండపి గిద్దలూరు నియోజకవర్గాల్లో రాష్ట్ర మంత్రులతో రెవెన్యూ అధికారులతో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ విభాగం సైతం గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వస్తున్నారంటే ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న జవాబుదారీతనం ఏమిటో స్పష్టం అవుతుందని ఈ సందర్భంగా మంత్రి స్వామి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ నాయక్ (సోషల్ వెల్ఫేర్) టంగుటూరు మండల తాసిల్దార్ జి ఆంజనేయులు టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ టిడిపి మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్ బొజ్జ శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ కానూరి రాధిక వెటర్నరీ అసిస్టెంట్ కే జ్యోతి వారి సిబ్బంది గ్రామంలోని రైతు నాయకులు రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో.... స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం : తహసిల్దార్ చనుమాల ఉష





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్ (పీసీపల్లి): స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ సమకూర్చిన పెదఇర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని తాసిల్దార్ ఛనుమాల ఉష అన్నారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు షేక్ అబ్దుల్ సుభాన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చనుమాల ఉష మాట్లాడుతూ నాయబ్ రసూల్ స్వయంకృషి సేవా సంస్థను స్థాపించి విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకి, స్వయంకృ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు పై అవగాహన కల్పించడం, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ పై అవగాహన కల్పించడం నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ని అభినందించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపిరెడ్డి మల్లికార్జున, పోలు కొండారెడ్డి, గోదా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 40 శాతం సబ్సిడీపై డ్రోన్ సరఫరా వనమా రవికుమార్, వ్యవసాయ అధికారి




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం తిమ్మారెడ్డిపల్లి, వరికుంటపాడు గ్రామాలలో మంగళవారం నాడు నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ వరి, మినుము, శనగ పంటలను సందర్శించి రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. వరిలో ఆశించే పలు తెగుళ్ల నివారణకు సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశనని పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. మినుము పంటలో బూడిద తెగులు నివారణకు ఎకరానికి 400 మిల్లీలీటర్ల హెక్సకోనజోల్ మందును నీటితో పిచికారి చేయాలి అని తెలిపారు. ఫెంగల్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన శనగ రైతులకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు అందచేయబోతున్నట్లు తెలిపారు. అలాగే 10 లక్షల విలువ చేసే డ్రోన్ యంత్రమును 40 శాతం సబ్సిడీపై తీసుకొనుటకు ఆసక్తి ఉన్న రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. 50 శాతం బ్యాంకు నుంచి రుణ సదుపాయం కూడా అందుతుంది కాబట్టి ఆసక్తి ఉన్న రైతు గ్రూపు ముందుకు వచ్చినట్లయితే వారికి రెండు వారాల డ్రోన్ శిక్షణ ఉచితంగా కల్పించి సర్టిఫికెట్ కూడా మంజూరు చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డికి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల ఘన నివాళి



కనిగిరి, రిపోర్టర్ జి ప్రసాద్ (శుభోదయం న్యూస్): సియస్ పురం పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పాలకొల్లు వేంకటేశ్వరరెడ్డి అకాల మరణం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం ఉదయం వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యంగా ఉండాలన్నారు..ఈసందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, మండల నాయకులు బైరెడ్డి జయరెడ్డి, మాజీ ఎంపీటీసీ మితికాల గురవయ్య, వాసు, రమేష్,పెద్దన్న,బోయిన కొండయ్య, దేవరాజు,చోడ రాజశేఖర్ రెడ్డి,కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, రంగారెడ్డి, చలమారెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, పాడు మండలం నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## పాత సింగరాయకొండలో రెవిన్యూ సదస్సులు..!



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-పాత సింగరాయకొండ గ్రామంలో రెవిన్యూ సదస్సులు (గ్రామసభలు) తేదీ 19-12-2024 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాత సింగరాయకొండ పంచాయతీ కార్యాలయం యందు మరియుతేదీ 20-12-2024 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాత సింగరాయకొండ సచివాలయం కార్యాలయంలో రెవిన్యూ సదస్సులు జరుగుతాయని సింగరాయకొండ తహసిల్దార్ గారు తెలిపారు.

**ఈ సదస్సులలో పాత సింగరాయకొండ రెవిన్యూ పరిధిలోని భూ సమస్యలపై అర్జీలు స్వీకరించబడతాయి. ముఖ్యంగా -**

భూ కొలతల్లో తేడాలు సర్వే నెంబర్లలో మార్పులు వారసత్వపు పేర్ల నమోదు సరిహద్దు సమస్యలు భూవిస్తీర్ణంలో తేడాలు రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు అసైన్డ్ మరియు చుక్కల భూములతో సంబంధిత సమస్యలుగ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భూ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని తహసిల్దార్ గారు సూచించారు. సదరు సమస్యలు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించబడతాయని ఆయన హామీ ఇచ్చారు.

## ఎస్ ఐ కిషోర్ బాబును అభినందించిన ఎస్పీ ఆర్ దామోదర్




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): విధి నిర్వహణలో విశేషమైన ప్రతిభ కనబరిచిన కనిగిరి నియోజకవర్గం పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సహచర పోలీస్ లు కిషోర్ బాబును అభినందించారు.

## రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



యాడికి డిసెంబర్ 17 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండలంలోని కోన ఉప్పలపాడు గ్రామం నందు నిమ్మ పంటలు మేలైన యాజమాన్య పద్ధతుల అవగాహన శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేకులకుంట వ్యవసాయ క్షేత్రం నుండి వచ్చిన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిమ్మలో వచ్చే వేరుకుల్లు తెగులు బంకు తెగులు నల్లమంగు , పులుసు పురుగు , శంకు తెగులు మొదలైన వాటి గురించి నివారణ చర్యలు గురుంచి వివరించడం జరిగినది, వేరుకుళ్ళు తెగులు నీటి తడుల వ్యత్యాశములు ద్వారా సోకుతుందని దీనిని తొలి దశలోనే



గుర్తించి నిర్వహణ పద్ధతుల నివారించవచ్చని తెలిపారు, వేరు కుళ్ళు తెగులు నివారణకు పచ్చి ఆకు ఎరువులు , జనుము పిల్లిపేసర ,తంగేడు వాటిని పాదులోని మట్టిని తీసి ఆకులను పరచి వాటి పై ఎస్.ఎస్.పి చెట్టుకి ఒక కిలో చొప్పున వేసి తీసిన మట్టిని మరల కప్పాలి , పచ్చి రొట్టెల వలన భూమి లోని సూక్ష్మజీవులు ముఖ్యంగా ట్రైకోడెర్మా సంఖ్య పెరిగి జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా తెగులను అరికట్టవచ్చు , ఎం 45 లేదా బావిస్టన్ మూడు గ్రాములు ఒక లిటర్ నీటికి కలిపి పది నుంచి 12 లీటరు నీటిని చెట్టు పాదుల్లో పోయవలెను, బంక తెగులు నివారణకు అలైట్ 2 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా రిడోమిల్ గోల్డ్ స్ప్రే చేయవలెను, నల్లమంగుకు ఓమైట్, కెమైట్, అబాసిన్ లేదా మెజిస్టర్ను , పులుసు పురుగు నివారణకు మొదటగా గోన పట్ట తో చెట్టుకు రుద్ది మినరల్ ఆయిల్ 5 ఎం.ఎల్ పూయాలి, నిమ్మలో పూతరాలకుండా ఉండుటకు ప్లానోఫిక్స్ ఒక ఎం.ఎల్ , 4.5 లీటరు కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు స్ప్రే చేయవలెను, ట్రైకోడెర్మా ఒక కేజీ, వేప పిండి పది కేజీలు , పశువుల ఎరువు 90 కేజీలు, బెల్లం సరిపడనంత మిశ్రమాన్ని కలిపి పది రోజులు తర్వాత చెట్టు కు 10 కేజీలు అందించాలని, అలాగే శంకు తెగులు నివారణకు సిట్రసిస్ స్పెషల్ ఐదు గ్రాములు 1 నీటికి కల్పిస్తే చేయడంవల్ల ఉపయోగం అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారికే రామలక్ష్మమ్మ, ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి , వీహెచ్ఏ రవికుమార్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది....

## ఘనంగా పి.వి నాయుడు జన్మదిన వేడుకలు



యాడికి డిసెంబర్ 17 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) మండలంలోనిరాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు, ఆదర్శ రైతు అవార్డు గ్రహీత పివి(పరిమి వెంకట)నాయుడు జన్మదిన వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అన్నదానం చేశారు.ఈ సందర్భంగా పివి



నాయుడు మాట్లాడుతూ రాయల చెరువు ప్రాంతంలో చెరువుకు నీళ్లు విడుదల చేసి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.రాయల చెరువులోని చెరువుకు మొదట నీళ్లు విడుదల చేయాలని ఆయన తెలిపారు.రైతాంగం సుభిక్షంగా ఉంటేనే గ్రామాలు బాగుంటాయని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పివి నాయుడు తల్లి ఆదెమ్మ, కుమారుడు విక్రమ్,కోడలు కృష్ణవేణి, మనవడు ఉజ్వల్ తేజస్ నాయుడు,పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల గుండెచప్పుడు షర్మిలమ్మ.



చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): కాంగ్రెస్ కార్యకర్తలను సమైక్యపరిచి ఒకనాటి కాంగ్రెస్ కంచుకోటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి కాంగ్రెస్ పాలిత రాష్ట్రంగా మార్చాలని దృఢ సంకల్పానికి ప్రతీక వైఎస్ షర్మిలా రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులతో కేక్ కట్ చేయించారు. విద్యార్థినిలు ఒకరికొకరు కేక్ తినిపించుకొని షర్మిలమ్మకు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాకీర్ రాసిన'రైస్ ది వాయిస్' అనే పుస్తకాలను విద్యార్థులకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామ కోటేశ్వరరావు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అధినేత డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్,ప్రముఖ బాల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు హాజీ షేక్ సలాం షేక్ నసురుద్దీన్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి మల్లికార్జునరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాటూరి కోటేశ్వరరావు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జాస్తి నాగాంజనేయులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అతిథులలో ఒకరైన దార్ల బుజ్జిబాబు తన ప్రసంగంలో మధ్యయుగ భారతదేశ చరిత్రలో రాణి రుద్రమదేవి రజియా సుల్తానా స్వతంత్ర భారతదేశ పోరాట చరిత్రలో ఝాన్సీ లక్ష్మీబాయి స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ఇందిరా గాంధీ విజయం సాధించడానికి కారణం అయిన ధైర్యాన్ని షర్మిలమ్మ పుణికి పుచ్చుకున్నందునే ఈనాడు సుదీర్ఘ చరిత్ర గలిగిన ఒక జాతీయ పార్టీ అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి బాలిక ధైర్యాన్ని గుండెల నిండా నింపుకొని సమస్యల మీద పోరాటం చేయాలని స్వయం రక్షణ సాధించాలని అన్నారు.వై. యం .సి.ఏ సంస్థ డైరెక్టర్ డాక్టర్ చుక్కా విన్సెంట్ పాల్ మాట్లాడుతూ ప్రతి మనిషికి ప్రేరణ కావాలని ఆ ప్రేరణ బాల్యం నుంచే కలగాలని విద్యార్థి దశలో మీరు చూపే ప్రతిభ సాహసం మానవత్వం మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని ఈనాడు ఏ పోటీ పరీక్షలలో చూసిన బాలుర కన్నా బాలికలు ముందంజలో ఉంటున్నారని అదేవిధంగా తమను తాము రక్షించుకోవడంలో కూడా ఎవరిమీద ఆధారపడకుండా బాలికలు స్వయం రక్షణను సాధించాలని అందుకు జాకీర్ రాసిన రైస్ ది వాయిస్ పుస్తకం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచెర్ల రామకోటేశ్వరరావు రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులు హాజీ షేక్ సలాం, షేక్ నస్రుద్దీన్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాటూరి కోటేశ్వరరావు పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాగి మల్లికార్జునరావు చిలకలూరిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎం విశ్వేశ్వరరావు సాగి నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ బి.సి.నాయకులు ఉప్పాల బాబు, పెదలెంక వెంకటేశ్వర్లు, పోలూరి మల్లికార్జున రావు ఎస్సీ నాయకులు పల్లె పోగు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు కారుచోల స్వప్న కుమార్, చిలకా నాగరాజు పట్టణ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్ బాషా చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే, షేక్ షేర్ హసన్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయండి..

### జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్




చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, పేదల పక్షాన నిలబడే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ మారుతీవరప్రసాద్ చెప్పారు. సోమవారం ఆయన ఈ నెల 26వ తేదీ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నదని తెలిపారు. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందని ,స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమందిప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు, తాడిత పీడత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. మహోజ్వల చరిత్ర కలిగిన భారత్ ను కాపాడుకోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపాలని పిలుపు నిచ్చారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు కింద పడి బాలుడు మృతి




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు మండలం అనంతసాగరం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన గోగినేని శ్రీకాంత్, నాగమణి,పెద్ద కుమారుడు కందుకూరు పట్టణంలో గౌతమ్ పబ్లిక్ ప్రవేట్ స్కూల్ నందు చదువుతున్నాడు మంగళవారం నాడు ఏదవిధిగా స్కూల్ కి వెళ్ళడానికి వ్యాన్ దగ్గిరికి వెళ్ళడూ వ్యాన్ ఎక్కినా సమయం లో తన తమ్ముడు మోసేజ్ఞ



రెండున్నర సంవత్సరం గల రెండొవ కుమారుడు వ్యాన్ కిందకు వెళ్లాడని అది గమనించక డ్రైవర్ వ్యాన్ వెనక్కి కదిలించడంలో టైర్ కింద పడి అక్కడిక్కడే మృతి చెందాడని ఆ వ్యాన్ న్ని కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించామని స్థానికులు తెలిపారు. ఏ ప్రవేట్ స్కూల్కైనా వ్యాన్ కి డ్రైవర్ మరియు అటెండర్ వుండాలని కానీ ఆ ప్రవేట్ స్కూల్ వ్యాన్ కి డ్రైవర్ మాత్రమే వున్నారని పర్వేక్షిచాల్సిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోపోవటం ఏమిటని పలువురులు నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న రైతులు "తోడ్పాటు" పథకానికి అర్హులు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న రైతులు తోడ్పాటు పథకానికి అర్హులని మండల వ్యవసాయ శాఖ అధికారులు శ్రీమతి జి స్వర్ణలత మంగళవారం తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా కందులూరు మర్లపాడు గ్రామాల్లో జరిగిన రైతుల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా గడ్డి పెంచుకునే రైతులకు 3 సంవత్సరాల వరకు తోడ్పాటు పథకాన్ని అందిస్తున్నామన్నారు. ఈ పథకం గురించి ఆమె వివరిస్తూ 0.5 ఎకరానికి మొదటి సంవత్సరము 32,000/- రూపాయలు రెండవ సంవత్సరం 25000/- రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు. నీటి వసతి ఉండి ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న రైతులు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. తనంతరం వివిధ అంశాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నాయకులు ఉద్యాన సహాయకులు సుజాత వెంకటేశ్వర్లు తదితరులు ఇరు గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొనడం జరిగింది.

## వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామంలో ఉన్న వేంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జి హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తేమ శాతం ఆధారంగా రైతులకు మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,రైతులు ఎవరూ మధ్య దళారులకు, వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మవద్దని, సీసీఐ సెంటర్ లోనే ఎం ఎస్ పి కి అమ్ముకోవాలని సూచించారు.రైతుకు సంబంధించిన పత్తి తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు.48 గంటల్లో రైతుకు డబ్బు జమ చేయాలని ఆదేశించారు.రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వ్యవసాయ శాఖ సహకారంతో తీసుకోవాలని సూచించారు, రైతులతో మాట్లాడి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు శాతం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు సిగ్గుచేటు

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్): దేశవ్యాప్త కులగనన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ మంగళవారం ఢిల్లీలో గర్జించారు. జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ఏర్పాటుచేసిన మహాధర్నా లో కేంద్ర ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. 1931 నాటి నుండి బీసీలకు రిజర్వేషన్ తగ్గించుకుంటూ వస్తున్నారని ఆయన అభివర్ణించారు. కేవలం రెండు శాతం అగ్రవర్ణాల పేదలుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కేంద్ర ప్రభుత్వం దిక్కుమాలిన ఆలోచన అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి హిందూ నిదానం తప్పితే, ప్రజల ప్రగతి కొరకు చేసిందేమీ లేదు అన్నారు. రాహుల్ గాంధీ కులం మతంతో సంబంధం లేదని అన్నారు. మాకు కావాల్సింది కులగనన అన్నారు. అమెరికా లాంటి దేశంలో బెగ్గింగ్ చేస్తే శిక్షలు ఉంటాయి. మనదేశంలో 300 కులాలు అడుక్కోవడమే వృత్తి అని రికార్డుల్లో నమోదు చేశారని నరేందర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1992- 93లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటులో 27 శాతం రిజర్వేషన్లు, 11 శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన అభివర్ణించారు. మండల కమిషన్ కి బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ వ్యతిరేకంగా వివరించాయని నేడు కాంగ్రెస్ తన తప్పును గ్రహించి బీసీ కులగణనకు పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. బిజెపికి బీసీల మీద ప్రేమ ఉంటే ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆలే శ్యాంజిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఉచితల పేరు మీద ప్రజలను సోమరిపోతులు చేస్తున్నారన్న మాజీ ఐపీఎస్ జయప్రకాష్ నారాయణ వాదనని నరేందర్ గౌడ్ కొట్టిపారేస్తూ వంగ్యంగా మాట్లాడారు. తెలంగాణలో కులగణన అంతిమ దశలో ఉందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నరేంద్ర గౌడ్ ఏర్పాటు చేసిన ధర్నాకు సంఘీభావం ప్రకటిస్తూ మాట్లాడారు. కులగననకు బిజెపి సహకరించడం లేదని అన్నారు. గతంలో వీపీ సింగ్ ను బిజెపి బలవంతంగా గద్దెదించారని అన్నారు. కులగనన్నకు దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. నరేందర్ గౌడ్ శ్రమ వృధా కాదు అని మల్లు రవి అన్నారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ 1931 నుంచి కుల గణనా అనే అంశం ఆటంకాలు నడుమ నలిగి నలుగుతూనే ఉంది అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కులగణన అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారు అన్నారు.రాజ్యాంగ పదవుల కోసం శాసనకర్తలు కావాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ అంబానీకు 28 న్యూస్ ఛానల్లు, 21 న్యూస్ పేపర్లు ఉన్నాయన్నారు. కేంద్రం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కోటాను తీసుకొచ్చి బీసీలను మోసం చేసిందన్నారు. పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో మేకపోతుల నరేందర్ గౌడ్ నడుస్తున్నారని అన్నారు.అనంతరం సాధిస్తాం కులగనణాన్ని నినాదాలుతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామ కృష్ణంరాజు, గిరగని బిక్షపతి,ఎర్ర శ్రీహరి, కడబోయిన మల్లేష్ యాదవ్, తవటం సత్యం, దేశగాని నాగరాజుగౌడ్, కొత్త విజయ్ బాబు, మహేష్, బత్తుల మహేంద్ర యాదవ్, కలాల నరసింహులు, పెంట అజయ్ పటేల్, కాల్వ మధు బాబు, పొన్నం ఉపేందర్ నాయుడు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థునులపై కిరాతకంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

### ఏఐవైఎఫ్ యూత్ కాంగ్రెస్ నాయకుల డిమాండ్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతూకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాలను మంగళవారం అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని వరుణ్ గౌడ్ సందర్శించారు, అనంతరం వారు మాట్లాడుతూ వలిగొండ మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడే సందర్భంలో ఇలాంటి ఘటనలు,ఇంతకుముందు కూడా జరిగాయని మాకు తెలిసింది అని విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని కోరారు.అదేవిధంగా,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్న భోజనంలో నాణ్యత లేని కారణంగా విద్యార్థులు ఇంటి నుంచి లంచ్ బాక్సులు తెచ్చుకుంటున్నారని వాటిపైన కూడా దృష్టి పెట్టి మధ్యాహ్న భోజనం అమలులో నూతన డైట్ అమలు చేయాలని అన్నారు.యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్న టీచర్లు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.అనంతరం మండల విద్యాధికారి భాస్కర్ కి విద్యారంగ సమస్యల పై వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి చరణ్, గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుగ్గ ఉదయ్,ఓర్స్ మనోజ్, అరుణ్, లింగస్వామి, దుర్గ, బాల్ నరసింహ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో తోడుగా నిలుస్తున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ -ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి





వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు అనారోగ్యంతో గుండె సమస్యతో బాధపడుతున్నారు అని హైదరాబాదులోని కాకతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి బండారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 20,000/ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం మూడు రోజులపాటు ఏర్పాటు చేయనున్నారు.మొదటి రోజులో భాగంగా మంగళవారం లింగంపేట్ మండలంలోని మోత గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్ర్యమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ జిల్లా పశు వైద్యాధికారులకు పశువులకు మెరుగైన వైద్యం అందించాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, పాలకవర్గ సభ్యులు, డాక్టర్ రవికుమార్, కామారెడ్డి జిల్లా పశువైద్యాధికారులు, లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారా గౌడ్, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ రావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగానివో అమరుల రాగానివో పాట ఆవిష్కరణ చేసిన వెన్నెల గద్దర్

### మీసాల రామన్న ను, సింగర్ శ్యామలక్క ను అభినందించిన సంస్కృతిక సారథి చైర్మన్ డా: వెన్నెల గద్దర్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): సంస్కృతి సంప్రదాయాలను నేటికీ కొనసాగిస్తున్న, కళాకారులను ప్రోత్సహించాలని, సంస్కృతిక శాఖ సారథి చైర్మన్ డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్ అన్నారు. మంగళవారం నాడు సంస్కృతిక సారథి కార్యాలయంలో వీరుల త్యాగానివో అమరుల రాగానివో పాటను సంస్కృతిక సారథి చైర్మన్ డా: వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా: వెన్నెల మాట్లాడుతూ... కొల్లాపూర్ పట్టణంలో మీసాల రామన్న స్టూడియో ద్వారా ఎంతోమంది, కళాకారులు వారి నైపుణ్యాన్ని చాటుకుంటున్నారని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న ను, రచన, గానం శ్యామలక్క లను, డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. సిడి ఆవిష్కరణ అనంతరం వెన్నెల గద్దర్ ను, మీసాల రామన్న, సింగర్ శ్యామలక్క లు శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సురేష్, విజయ రాములు, మీసాల ఎల్లేష్, రవి కుమార్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెన్షనర్ల దినోత్సవం
# పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి




ఖమ్మం జిల్లా ప్రతినిధి వేల్పుల మురళి (శుభోదయం న్యూస్ ):జాతీయ పెన్షనర్ల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు . ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడీ అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచంద్రావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సభికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తమ్మడి పద్మారావు హాజరై,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమంలో భాగంగా, ఉద్యమ కళాకారుల నాయకులు యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించే కళాకారుల హక్కుల సాధన ఉద్యమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.డిసెంబర్ 21 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులో జరిగేతెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి అని,రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగుతున్నది.ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి, అర్హులైన కళాకారులకు నెలకి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి. సాంస్కృతిక సారదులుగా 1000 మంది అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు కేటాయించాలి.కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డును అందజేయాలి.ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య, జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు గంధమల్ల మల్లమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు చెరుపల్లి,బత్తిని రవిందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దులు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం, కళాకారుల విభాగం జిల్లా నాయకులు సురుపంగా గణేష్,కదిరేని స్వామి జిల్లా కార్యదర్శి, వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్, పుసుకూరి లింగస్వామి, ఆయటిపాములు పుష్ప, దండ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు నెలకు 18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించలి

**పి.జయ లక్ష్మీ, రాష్ట్ర అధ్యక్షురాలు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ )**



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన రాష్ట్ర బస్సు జాత ఈరోజు ఉదయం 10 గంటలకు గోదావరిఖని కి చేరుకుంది.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి నాయకత్వంలో సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలతో



మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద జాత బృంద నాయకులు పి.జయ లక్ష్మీ , ఆర్.నీలాదేవి,పి.గంగమని,ఆర్.సాధన, ఎన్.పద్మ, కె.సునీత, ఎం.బాలమని గర్లను స్వాగతించారు. అనంతరం జాత బృంద నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.పి.జయలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. బి.ఆర్.ఎస్. కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైనసౌకర్యాలుకల్పిస్తమని,వేతనాలుపెంచుతామని,దీంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరచడం జరిగిందని అన్నారు. ఆశాల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ వాటిని అమలు చేయలేదని అన్నారు.ఈ మధ్యకాలంలో అశాలకు ఫిక్సిడ్ వేతనం 18 వేలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్యశాఖా మంత్రికి రాష్ట్రఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలకుమంత్రులకు ఆశా వర్కర్స్ అనేకసార్లు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేయడం జరిగింది.అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలుపట్టించుకోక పోవడం వల్లనే ఈ రోజు బస్సు జాత చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈ బస్సు జాత డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైన ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు 18 వేల వేతనం నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ. ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా దేశ వ్యాప్తంగా సీఐటీయూ స్కీం వర్కర్ల సమస్యలుపరిష్కరించాలని పోరాటాలు నిర్వహిస్తుంది. దీని ఫలితంగా 2013లో జరిగిన 45వ లేబర్ ఇండియన్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలనుకార్మికులుగా గుర్తించి,కనీస వేతనాలు,పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసింది. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడిచినా ఆ సిఫారసులను మాత్రం అమలు చేయడం లేదన్నారు.ఇప్పటికైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అశాల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామా చారి, ఉపాధ్యక్షులుఎన్.బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య, జి.లక్ష్మారెడ్డి, ఆశా కార్యకర్తలు పుష్ప లత,రాజ కుమారి, నాగ జ్యోతి, సిహెచ్ .రాధ, ఏ,శ్రీలత, ఎన్, మంజుల,టీ .సృజన,దీప,మహేశ్వరి,సుజాత,వాణి,వరలక్ష్మీ,రాజయ్య,టి.నరహరి, రవి,బాల కృష్ణ, ఎ.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన

**రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ -సురేష్,(శుభోదయం న్యూస్) అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా....ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన లగచర్ల రైతులకు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల బాధితులకు న్యాయం చేయాలిని రైతులపై



పెట్టినా కేసులు ఎత్తి వేయాలి డిమాండ్ చేశారు. భూములివ్వని రైతులపై థర్డ్ డిగ్రి అక్రమ కేసులా అని ప్రశ్నించారు.రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోందని రైతు బతికే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదన్నారు. గిరిజన రైతులకు సంకేళ్లా సిగ్గు సిగ్గని ఇది లూఠీ రాజ్యం లాఠీ రాజ్యమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ పర్లపల్లి రవి జిమ్మిబాబు నూతి తిరుపతి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ పిల్లి రమేష్ కుదుదుల శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి యాసర్ల తిమ్మెతి నిట్టూరి రాజు వద్దూరి రాములు వెంకన్న అవునూరి వెంకటేష్ కనకలక్ష్మి గుంపుల లక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి "తెలంగాణ 3ఐ800=2400 మెగావాట్ల ప్లాంటులను" నిలిపివేయడం మరియు ఎన్ టి పి సి భూ నిర్వాసిత పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కే రాజన్న జిల్లా కార్యదర్శి సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ**




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,((శుభోదయం న్యూస్ ): సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ.14-11-1978 లో ఎన్టిపిసి రామగుండం థర్మల్ ప్రాజెక్టును ప్రారంభించి 47 సంవత్సరాలు అవుతుంది, థర్మల్ ప్రాజెక్టు కొరకు 17 గ్రామాలు, 1000 ఇండ్లు, 10.300 ఎకరాల భూమిని ల్యాండ్ ఆక్వేషన్ ద్వారా తీసుకున్నారని, ఈ భూమికి ఒక ఎకరానికి 5.వేల నుండి 6.వేల రూపాయల వరకు రైతులకు చెల్లించారు, ఈ ప్రాంతంలో 17 గ్రామాల ప్రజలకు ఉద్యోగ అవకాశాలు ఇస్తామని హామీ ఇచ్చినారని, ఇప్పుడు మళ్లీ "3ఐ800=2400 మెగావాట్ల తెలంగాణ ప్లాంట్ల" ప్రాజెక్టును ప్రారంభిస్తారని తెలిసింది, ఇంతకుముందు తెలంగాణ 2ఐ800=1600 మెగావాట్ల ప్లాంటులలో ఉత్పత్తి ప్రారంభమైంది, ఇప్పటికే 4200 మెగావాట్లు రామగుండంలో ఉత్పత్తి అవుతున్నది, ఈ థర్మల్ పవర్ ప్లాంటుల వలన రామగుండం పారిశ్రామిక ప్రాంతం లో కలుషిత వాతావరణం ఏర్పడింది, ఈ పర్యావరణం ద్వారా ప్రజలకు అనేక రకాలుగా జబ్బులు అస్తమా, టీబి, బీపి, షుగర్, క్యాన్సర్, కిడ్నీ లాంటి జబ్బులకు గురి అవుతున్నారు. భూ నిర్వాసితులు ఎంప్లాయిమెంట్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రకారం 450 మంది ఉన్నారు, వీరి వయసు కూడాఅయిపోయింది, ఇదే కాకుండా ప్రాజెక్టులో కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు తెలంగాణ ప్రాజెక్టులో ఉపాధి కల్పిస్తామని 2018 అగ్రిమెంట్ లో ఒప్పుకున్నారు. ఎన్ టి పి సి. ప్లాంట్ ల అవసరానికి మించి భూమిని భూసేకరణ ద్వారా 10.300 ఎకరాల భూమిని తీసుకుని ప్రజలకు అన్యాయం చేశారు, ఇప్పుడు ఆ భూమి విలువ ఎకరానికి 50 లక్షలరూపాయల నుండి కోటి రూపాయల వరకుఉందన్నారు.ఈ భూమి నుండి లీజ్ పేరుతో 727. ఎకరాల భూమిని సింగరేణికి అమ్మినారని వాస్తవానికి రైతుల నుంచి సేకరించిన భూములు రైతులకు చెందాలి కానీ "ఎన్ టి పి సి" యజమాన్యం అలా చేయలేదు, ఇన్ని సంవత్సరాల తర్వాత కొత్తగా3ఐ800=2400 మెగావాట్స్ ల పవర్ ప్లాంటులను తీసుకురావడం సరైనది కాదని, ఈ ప్లాంటు లు రావడం ద్వారా ఈ ప్రాంత ప్రజలు మరి ఇంకా ఎక్కువ పొల్యూషన్ కు గురి అయ్యే అవకాశం ఉందన్నారు, ఎన్ టి పి సి యాజమాన్యం ప్రస్తుతం కొత్తగా ఉత్పత్తి అవుతున్న 2ఐ800=1600 మెగావాట్స్ తెలంగాణ ప్లాంటులలో భూనిర్వాసితులకు, కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు ఏ ఒక్కరికి కూడా ఉద్యోగ అవకాశాలు కలిపించలేదనారు. కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో కాంట్రాక్టర్లు తక్కువ కొటేషన్ ద్వారా టెండర్లు పొంది, కాంట్రాక్టు ఉద్యోగాలను 4 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు అమ్ముకుంటున్నారని, ప్రస్తుతానికి ఎన్ టి పి సి లో భారీగా కాంట్రాక్ట్ కార్మికుల రిక్రూట్మెంట్ లో కుంభకోణం జరుగుతున్నప్పటికీ "ఎన్ టి పి సి యజమాన్యంపట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్ టి పి సి లో జరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాల అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఎన్ టి పి సి యాజమాన్యానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తరఫున లేక పంపించామని ఈ సందర్భంగాతెలియజేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.19న జరిగే ప్రజా అభిప్రాయ సేకరణలో ఎన్టిపిసి యాజమాన్యం ఈ క్రింది విషయాలపైన తగు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్,ఉపాధ్యక్షులు చిలుక శంకర్, ప్రధాన కార్యదర్శి డి అశోక్, సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కొల్లూరి మల్లేష్, గుండు రాజయ్య,పి వై ఎల్ నాయకులు సమ్మెట తిరుపతి, ఆర్,రాయమల్లు,నర్సయ్య లు తదితరులు పాల్గొన్నారు.భూ నిర్వాసితులు చాలామంది చనిపోవడం, ఏజ్ బార్ అయిపోవడం జరిగింది కావున వీరి వారసులందరికి కొత్తగా ఉత్పత్తి అవుతున్న 2ఐ800 మెగావాట్ల ప్లాంట్ లో పర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలి, అలాగే ఉద్యోగం చేయలేని భూనిర్వాస్యతులు అందరికీ సి.ఎస్.ఆర్ నిధుల నుండి ప్రతినెల ఒక్కొక్కరికి పదివేల రూపాయలు పింఛన్ తో పాటు ఉచిత హాస్పిటల్ ట్రీట్మెంట్ అవకాశం కల్పించాలి. కాంట్రాక్టు కార్మికుల వారసులకు మరియు స్థానికంగా చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి, ఈ కాంట్రాక్టు ఉద్యోగాలను అవినీతికి తావులేకుండా పారదర్శకంగా రిక్రూట్మెంట్ చేయాలి. ఎన్టిపిసి భూనిర్వాసిత గ్రామాలకు సి ఎస్ ఆర్ నిధుల నుండి అన్ని రకాల కావలసిన మౌలిక వసతులను కల్పించాలి.అలాగే ఎన్ టి పి సి పరిసర ప్రాంతంలో ఐదు కిలోమీటర్లు ఉన్న గ్రామాలకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలి.ఎన్ టి పి సి యజమాన్యం తీసుకున్న భూములు, ప్లాంటుకు సరిపోగా మిగులుభూములను రైతులకే ఇవ్వాలి.ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పర్యావరణం దెబ్బతినకుండా చెట్లను విరివిగా నాటి సంరక్షించాలి మరియు పొల్యూషన్ నివారించే కార్యక్రమాలు చేపట్టాలి. రామగుండం ప్రాంతం మరింత పొల్యూషన్ కు గురికావాల్సి వస్తుంది కనుక నూతనంగా నిర్మించనున్న 3ఐ800=2400 మెగావాట్స్ ల తెలంగాణ థర్మల్ పవర్ ప్లాంటులను రద్దు చేయాలి.

## సింగరేణి ,ఎన్టీపీసీ , కెశోరం, కాంట్రాక్టు కార్మికుల గొంతుగా

**అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే**



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు దాదాపుగా 36 అకాడమీల తోటి పల్లె ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను సైతం గుర్తించి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దున ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.భారతదేశం లోని మన ప్రాంత క్రీడాకారులను జాతీయ స్థాయిలో ప్రోత్సాహకాలు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది ఆనాటి క్రీడా శాఖ మంత్రి వర్యులు హైదరాబాద్ లో మకాం వేసి ప్రభుత్వ నిర్ణయాలను మెచ్చుకోవడం జరిగింది. ఆలాంటి కార్యక్రమాలు గత 10 సంవత్సరాల కాలంలో తుగ్గలో తొక్కిన చరిత్ర బి.ఆర్.ఎస్ పార్టీది తెలంగాణ రాష్ట్రం కు రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక క్రీడాకారులకు అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతున్న తరుణంలో రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలంగాణ అసెంబ్లీ తెలంగాణ ప్రభుత్వం శీతాకాల సమావేశాలు నిర్వహించడం జరుగుతున్న తరుణంలో గౌరవ రామగుండం ఎమ్మెల్యే గారు సభకు హాజరై తను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంత సమస్యల గురించి ప్రసంగించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారుమాట్లాడుతూనేను ప్రాతినిధ్యం వహిస్తున్న రామగుండం కార్మిక ప్రాంతం , ఇక్కడ సింగరేణి , ఎన్టీపీసీ, కెశోరం సంస్థల లో సుమారుగా 25 వేల మంది కార్మికుల విధులు నిర్వహిస్తున్నారు.వారు చేస్తున్న పనికి సరైన వేతనాలు అందడం లేదు అని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి జి.ఓ. నంబర్ 22 ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వానికి మా కార్మికుల పక్షాన ధన్యవాదాలు జి.ఓ. 22 ను త్వరితగతిన అమలు చేసి నా ప్రాంత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరడం జరిగింది.దీనితో పాటుగా మున్సిపల్ కార్మికులకు సంబంధించిన వేతనాల గురించి త్వరగా నిర్ణయం తీసుకోని రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి 50 డివిజన్లలో ఉన్న కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి అని గౌరవ ఎమ్మెల్యే గారు వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఇంద్రనగర్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకుడు మాజీ జడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం సర్వేలో పాల్గొన్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోచయ్య, బిట్ల సురేందర్, ముక్రం తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన దుంపల బాలరాజ్ గత ఆరు నెలల నుండి తన కుటుంబ సభ్యులతో కలిసి డ్రైవింగ్ చేసుకుంటూ హైదరాబాదులో జీవనం కొనసాగిస్తున్నాడు అప్పుడప్పుడు తన ఇంటికి వచ్చి పోతూ ఉండేవాడు. ఆ విధంగానే ఈనెల తేది 5వ తారీఖున దేవునిపల్లి వచ్చి హైదరాబాద్ వెళ్ళినాడు.మంగళవారం ఉదయం 7 గంటల 45 నిమిషాలకు తన ఇంటి పక్కన ఉండే జగదీష్ ఫోన్ చేసి మీ ఇంటి తలుపులకు ఉన్న తాళం పగలగొట్టి ఉన్నదని తెలుపగా వెంటనే ఇట్టి విషయమై బాలరాజు మర్యాద తన కుటుంబ సభ్యులు దేవునిపల్లి కి వచ్చి ఇంటిని పరిశీలించగా ఇంట్లోని బీరువా తలుపులు పగలగొట్టబడి ఉండి బీరువాలోని సుమారు 80 తులాల వెండి ఆభరణాలు దొంగిలించబడినవని బాలరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణం నందు జిల్లా ఉన్నంత పాఠశాల బాలురు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్యం అధ్యక్షతన మేరకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన ఇవ్వడం జరిగింది. ఎం ఏ సలీం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సలహాదారులు లింగమయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది, బ్రహ్మాస్త్రం లాంటిదని తెలిపారు. లింగంపేట మండలాధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వ కార్యాలయంలో పారిదర్శకత జవాబు దారి తనం ఉండాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆక్టివిటీస్ సాయికుమార్, గోపాల్, దేవేందర్ ఉపాధ్యాయులు యాదయ్య, హనుమంత్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి.




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), డిసెంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసే ప్రకటనలలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద బడ్జెట్ను కేటాయించి, ఎస్సీ ఎస్టీ పత్రికల ను ప్రోత్సహించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ అంబేద్కర్ మీడియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.అలాగే రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లో కూడా డిప్యూటీ డైరెక్టర్ చరణ్ దాసుకు ఫిర్యాదు అందజేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మీడియా కమిటీల్లో, అలాగే అక్రిడిటేషన్ కమిటీలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులకు ప్రాతనిధ్యం కల్పించాలని కోరడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 46 లో సూచించినట్లు " ప్రభుత్వం బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీల విద్యకు సంబంధించి, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి విశేష శ్రద్ధతో పనిచేయాలని, అన్ని రకాల దోపిడీల నుండి ఆయా వర్గాలను రక్షించాలని" సూచిస్తుంది. ఈ నిబంధన ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరడం జరిగింది. అలాగే రాజ్యాంగంలోని 16వ భాగం ఆర్టికల్ 335 ప్రకారం " యూనియన్ లేదా రాష్ట్ర సర్వీసులు, మరియు పోస్టులను నియామకం చేయుటలో ఎస్సీ ఎస్టీ తెగల వారి దరఖాస్తులను పరిగణంలోకి తీసుకోవాలని" సూచిస్తుంది. ఈ మేరకు తెలంగాణ మీడియా అకాడమీ ని కూడా విచారణ చేయాలని కోరడం జరిగింది. అలాగే త్వరలో జాతీయ ఎస్టీ కమిషన్ ను కూడా కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ మూడవత్ రాములు, జర్నలిస్టులు శాంతయ్య, ధర్మానాయక్, జర్నలిస్టులు సాయిరాజ్, జగదీశ్వర్ తోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ ఎన్నిక



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :ఆర్యవైశ్య సంఘం పాపన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గజవాడ రాజేశ్వర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పాపన్నపేటలో కమిటీ సమావేశం నిర్వహించారు.ప్రధాన కార్యదర్శిగా రామారపు రవీందర్ గుప్త,కోశాధికారిగా మదిరే వీరేశం గుప్త ఎన్నికయ్యారు.మహిళా విభాగం అధ్యక్షురాలిగా బెజుగం రజినీ,ప్రధాన కార్యదర్శిగా పత్తి మంజుల,కోశాధికారిగా చీనూరి వీణ లు ఎన్నికయ్యారు.ఈసందర్భంగా రాజేశ్వర్ గుప్త మాట్లాడుతూ..ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# అతి పెద్ద ఐస్‌బర్గ్... మళ్లీ కదిలింది!

### ఏ23ఏ ఐస్‌బర్గ్ అంతిమయాత్ర?
### వెచ్చని సముద్రజలాల వైపు పయనం
### త్వరలో పూర్తిగా కరిగి కనుమరుగు



ఏ23ఏ. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఐస్‌బర్గ్. తాజా కొలతల ప్రకారం దాని విస్తీర్ణం 3,672 చదరపు కిలోమీటర్లు! చూపు తిప్పుకోనివ్వని ఆర్చిలు, అందమైన గుహలతో పర్యాటకులకు ఎంతగానో ఆకర్షిస్తూ ఉంటుంది. ఇది 1986లో ఫిల్‌క్నర్ రోన్ మంచుఫలకం నుంచి విడివడింది. కొన్నాళ్లపాటు కాస్త దూరం కదిలాక అంటార్కిటికాలోని వెడ్‌డెల్ సముద్ర ఉపరితలంపై సెటిలైపోయింది. 30 ఏళ్లపాటు అక్కడే స్తబ్ధుగా ఉండిపోయింది. అందులోని అందమైన గుహలను, దాని పొడవునా ఏర్పడే రకరకాల ఆకృతుల మంచు ఆర్చిలను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచీ ఏటా పర్యాటకులు పోటెత్తుతుంటారు. అలాంటి ఏ23ఏ 2020లో స్వల్పంగా కరిగిపోవడంతో మళ్లీ కదలడం మొదలు పెట్టింది. అంటార్కిటికాలోని టైలర్ కాలమ్‌లో ఉపరితలానికి తాకడంతో కొద్ది నెలలుగా అక్కడే నిలిచిపోయింది. మంచు కరుగుతుండటంతో కొద్ది రోజులుగా అది మళ్లీ కదలడం మొదలుపెట్టినట్టు బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే (బీఏఎస్) బృందం వెల్లడించింది. "ఏ23ఏ ఐస్‌బర్గ్ సముద్ర ప్రవాహాల తాకిడికి క్రమంగా వెచ్చని జలాలవైపు సాగుతోంది. సౌత్ జార్జియాలోని మారుమూల దీవుల గుండా వెళ్తూ క్రమక్రమంగా కరిగి కొన్నాళ్లలో పూర్తిగా కనుమరుగవుతుంది"అని ప్రకటించింది. దాంతో సైంటిస్టులందరి దృష్టి దానిమీదే కేంద్రీకృతమైందిప్పుడు. ఏ23ఏను సైంటిస్టులు 1986లో తొలిసారిగా గమనించారు. అప్పట్లో అది 3,900 చ.కి.మీ. పై చిలుకు విస్తీర్ణంతో ఉండేది. నాటినుంచీ చాలాకాలం పాటు ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఐస్‌బర్గ్‌గా నిలుస్తూ వచ్చింది. మధ్యలో దానికంటే పెద్ద పరిమాణంలో ఏ68 (2017లో), ఏ76 (2021లో) వంటివి పుట్టుకొచ్చినా అవన్నీ చూస్తుండగానే కరిగి చిన్నవైపోయాయి. ఏ23ఏ దర్జా మాత్రం అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజా కదలికల పుణ్యమా అని అది ఇక మూణ్నాళ్ల ముచ్చటేనంటున్నారు సైంటిస్టులు. అయితే అది కరగడం వల్ల సముద్రమట్టం పెరగడం వంటి ముప్పు ఉండకపోవచ్చని వాళ్లు చెబుతున్నారు. ఏ23ఏ కరుగుదలకు గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులే కారణమని వాపోతున్నారు.

## ఆప్ ఎమ్మెల్యేను నిర్బంధించిన గుజరాత్ పోలీసులు



గాంధీనగర్ : గిరిజన నేత, ఆప్ ఎమ్మెల్యే చైతర్ వాసవను మంగళవారం గుజరాత్ పోలీసులు నిర్బంధించారు. ఆయనతో పాటు సుమారు 100 మంది అనుచరులు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఓ కేసుకి సంబంధించి భరూచ్‌లోని పోలీస్ స్టేషన్‌లో లంగిపోయేందుకు వెళుతున్న ఆయనను నర్మదా జిల్లాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు సమాచారం లేకుండా పోలీస్ స్టేషన్ ఎదుట హాజరయ్యేందుకు వెళుతున్నారని, శాంతి భద్రతల దృష్ట్యా ఆయనను అదుపులోకి తీసుకున్నామని దేడియాపాడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ పాండ్య తెలిపారు. డిసెంబర్ 3న భరూచ్ జిల్లాలోని అంకలేశ్వర్ జిఐడిసి (గుజరాత్ ఇండిస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్)లోని పారిశ్రామిక యూనిట్‌లో బాయిలర్ పేలడంతో నలుగురు కార్మికులు మరణించారు. మృతుల కుటుంబసభ్యులను పరామర్శించేందుకు చైతర్ వాసవ్ వెళ్లారు. అయితే పారిశ్రామిక యూనిట్ ఆవరణలోకి ఎమ్మెల్యే తన మద్దతుదారులతో అనధికారికంగా ప్రవేశించారంటూ చైతర్ వాసవపై డిసెంబర్ 10న పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు, ఇతర అధికారులను విధులు నిర్వహించకుండా అడ్డుకోవడం, ఫ్యాక్టరీ అధికారులను బెదిరించడం, పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల కుటుంబసభ్యులను రెచ్చగొట్టారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## కనీస పెన్షన్‌ను పెంచాలని కేంద్రాన్ని కోరిన లేబర్ కమిటీ




న్యూఢిల్లీ : కనీస పెన్షన్‌ను పెంచాలని లేబర్ కమిటీ కేంద్రాన్ని కోరింది. బిజెపి సీనియర్ నేత బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని లేబర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఇపిఎస్) కింద ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) చెల్లించే కనీస పెన్షన్‌ను రూ. వెయ్యి పెంచాలని కేంద్రానికి సిఫారసు చేసింది. శీతాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం పార్లమెంటులో కమిటీ నివేదిక సమర్పించింది. నెలకు కనీస పెన్షన్ రూ. వెయ్యి అమలులోకి వచ్చి దశాబ్ద కాలం గడిచిందని కమిటీ నివేదికలో పేర్కొంది. 2014తో పోలిస్తే, ఇతర సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుంటే 2024లో జీవన వ్యయం అనేక రెట్లు పెరిగిందని 2023లో మౌఖికంగా వివిధ సంస్థలు కమిటీకి నివేదించాయి. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకుని పెన్షన్ పెంపు అంశాన్ని తీవ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కమిటీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ, పెన్షన్‌దారులు, వారి కుటుంబ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా సంబంధిత మంత్రిత్వ శాఖ /ఇపిఎఫ్ఓ సామరస్యమైన పరిష్కారం చూడాలని తెలిపింది. ఇపిఎస్ కింద, కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.15,000 వేతన పరిమితితో 1.16 శాతం వేతనాన్ని అందిస్తోంది. కనీస పెన్షన్ రూ.1,000మరియు అసలు వ్యక్తి పెన్షన్ మధ్య ఉన్న మొత్తం వ్యత్యాసాన్ని కూడా తిరిగి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో చెల్లిస్తోంది. 2023 -24లో నెలకు రూ.1,000 కనీస పెన్షన్ పొందుతున్న మొత్తం పెన్షన్ దారుల సంఖ్య 20,64,805 కాగా, 2023, ఏప్రిల్ 1 నుండి ఈ ఏడాది మార్చి 31 వరకు నెలకు రూ. వెయ్యి కనీస పెన్షన్ అందించడానికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.957.55 కోట్లు అయినట్లు నివేదిక తెలిపింది. కార్మిక చట్టాలు ఇంకా అమలు కాలేదని నివేదిక తెలిపింది. కనీస పెన్షన్‌ను పెంచాలని కార్మిక సంఘాలు, పెన్షనర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెన్షన్ జైఘోష్ మహార్యాలీ సందర్భంగా నేషనల్ మిషన్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్) ఇండియా బ్యానర్ కింద ఉద్యోగులు ఆదివారం స్థానిక జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో పడిపోయిన గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. ఇటీవలి కాలంలో గాలి నాణ్యతలు మెరుగుపడినా.. మంగళవారం నాటికి మళ్లీ గాలి నాణ్యతలు క్షీణించాయి. ఈరోజు ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 421 వద్ద నమోదైందని, తీవ్రస్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యాయని కమిషనర్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) వెల్లడించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్, అశోక్ విహార్, బవానా, జహంగిర్‌పురి, అలీపూర్‌లలో 400-470 వద్ద గాలి నాణ్యతలు నమోదయ్యాయని సిఎక్యూఎం తెలిపింది. ఢిల్లీలో సాధారణ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్ నమైదనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. గాలి నాణ్యతలు, ఉష్ణోగ్రతలు పడిపోవడంతో.. ఢిల్లీలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. దృశ్యమానత బాగా తగ్గింది.

# ఈ-విధాన్ ప్రాజెక్ట్‌పై ఏపీ ఒప్పందం

### వైఎస్సార్ సీపీ ఎంపీల ప్రశ్నలకు రాజ్యసభలో కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ: శాసన, శాసన మండలిలో ఈ-విధాన్ ప్రాజెక్ట్ అమలుపై ఏపీతో పాటు 26 రాష్ట్రాలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురగన్ తెలిపారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ-విధాన్ ప్రాజెక్ట్ అంశంపై వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### డ్రోన్ల ఉత్పత్తి ప్రోత్సాహకం

ఏపీలో డ్రోన్లు, డ్రోన్ల భాగాల కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం (పీఎల్ఐ) కింద మూడేళ్లకు రూ.120కోట్లు ప్రకటించినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర మోహల్ తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### మహారాష్ట్రలోని ఆరు జిల్లాలకు గోదావరి నీళ్లు

గోదావరి బేసిన్‌లోని ప్రాణహిత ఉప బేసిన్‌లోని వైన్ గంగా నదిపై ఉన్న గోసిఖుర్ద్(ఇందిరా సాగర్) ప్రాజెక్ట్ నుంచి 1,772 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించి మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలోని ఆరు జిల్లాలకు సరఫరా చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి తెలిపారు. వైన్‌గంగా-నల్లంగా నదుల అనుసంధాన ప్రాజెక్ట్‌పై వైఎస్సార్ సీపీ ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### 73.22లక్షల మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలు

దేశవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల్లో 73,22,965లక్షల మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలు నోటిఫై చేసినట్లు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ ఎస్.నిరంజన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

### స్మార్ట్ సిటీ కింద 47 ప్రాజెక్ట్‌లు..


విశాఖపట్నం, కాకినాడ, అమరావతి, తిరుపతి నగరాల్లో రూ.6,616కోట్లతో 281 స్మార్ట్‌సిటీ ప్రాజెక్ట్‌లను ప్రారంభించగా.. దాదాపు 83శాతం పూర్తి అయినట్లు కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి, విద్యుత్తు శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. 'అమరావతిలో రూ.930కోట్లతో 20 ప్రాజెక్ట్‌లను ప్రారంభించగా.. రూ.746కోట్ల వ్యయంతో 14 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.184కోట్లతో ఆరు ప్రాజెక్ట్‌ల నిర్మాణం జరుగుతోంది. కాకినాడలో రూ.1,908కోట్లతో 92 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,722.97కోట్లతో 79 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.185.12కోట్లతో 13 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి.తిరుపతిలో రూ.2,082.75కోట్లతో 104 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,610.65కోట్లతో 79 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.472.10కోట్లతో 25 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి. ఇక విశాఖపట్నంకు రూ.1,695.23కోట్లతో 65 ప్రాజెక్ట్‌లు మంజూరు కాగా.. రూ.1,573.58కోట్లతో 62 ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. రూ.121.65కోట్లతో 3 ప్రాజెక్ట్‌ల పనులు జరుగుతున్నాయి' అని కేంద్ర మంత్రి తెలిపారు.

### 241.4వేల మంది ఎల్‌పీజీ సబ్సిడీని వదులుకున్నారు

ఏపీలో 2,41.4వేల మంది తమ ఎల్‌పీజీ సబ్సిడీని వదులుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీ పరిమళ్‌నత్వానీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

# ఆ లేఖల్లో ఏముంది..

### నెహ్రూ లేఖలపై రాజకీయ రగడ
### పీఎం మ్యూజియం నుంచి సోనియా చెంతకు
### 2008లో యూపీఏ హయాంలో ఉదంతం
### తిరిగివ్వాలని కోరిన మ్యూజియం వర్గాలు
### వాటిలో ఎడ్వినా-నెహ్రూ రాసుకున్న లేఖలు
### మరోసారి తెరపైకి వారిద్దరి సాన్నిహిత్యం
### వ్యక్తిగత ఆస్తి కాదు, తిరిగివ్వాల్సిందే: బీజేపీ



దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ లేఖలు మరోసారి వార్తల్లోకెక్కాయి. స్వాతంత్ర్య పోరాట సమయంలో పుంఖానుపుంఖాలుగా ఆయన రాసిన లేఖలు అనంతర కాలంలో ఎంతగానో ప్రసిద్ధికెక్కాయి. బ్రిటిషర్ల చెరలో జైలు జీవితం అనుభవిస్తూ కూతురు ఇందిరకు రాసిన లేఖలైతే సంకలనాలుగా వెలువడి ఎంతో ఆదరణ కూడా పొందాయి. జయప్రకాశ్ నారాయణ్ వంటి రాజకీయ ఉద్దండులు మొదలుకుని భౌతికశాస్త్ర దిగ్గజం ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ దాకా ప్రముఖులెందరితోనో నెహ్రూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు లోకప్రసిద్ధం. చక్కని రచనా శైలికే గాక అద్భుతమైన అభివ్యక్తికి వాటిని నిలువెత్తు నిదర్శనంగా చెబుతుంటారు. నెహ్రూ తదనంతరం ఆయన లేఖలన్నింటినీ ప్రధానమంత్రి మ్యూజియం, లైబ్రరీ (పీఎంఎంఎల్)లో భద్రపరిచారు. అయితే యూపీఏ హయాంలో 2008లో కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ వాటన్నింటినీ తన నివాసానికి తరలించిన వైనం ఇప్పుడు రాజకీయ రగడకు దారితీస్తోంది. నెహ్రూ లేఖలతో కూడిన ఏకంగా 51 పెట్టెలను తన సోనియా తరలించుకుని వెళ్లారని బీజేపీ ఆరోపిస్తోంది. వాటన్నింటినీ తిరిగివ్వాల్సిందిగా పీఎంఎంఎల్ తాజాగా సోనియాను కోరింది. కనీసం జిరాక్సుల్లో, పీడీఎఫ్‌లో అయినా అందజేస్తే భద్రపరుస్తామంటూ విజ్ఞప్తి చేసింది. దాంతో, "అసలు నెహ్రూ లేఖలను సోనియా పనిగట్టుకుని తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? అందుకెవరు అనుమతించారు? 16 ఏళ్లుగా తన వద్దే ఎందుకు ఉంచుకున్నారు? ఎందుకు తిరిగివ్వడం లేదు? అంతగా దాచాల్సిన అంశాలు ఆ లేఖల్లో ఏమున్నాయి?" వంటి అనేకానేక ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. వీటికి సమాధానంగా అన్ని వేళ్లూ నెహ్రూ-ఎడ్వినా లేఖలవైపే చూపిస్తుండటం విశేషం. ఎడ్వినా నాటి వైస్రాయ్ లార్డ్ మౌంట్‌బాటెన్ భార్య. ఆమెకు, నెహ్రూకు మధ్య చాలా సాన్నిహిత్యం ఉండంటారు. "నిజానికిది బహిరంగ రహస్యమే. అప్పట్లో రాజకీయ వర్గాల్లో నిత్యం అందరి నోళ్లలోనూ నానిన అంశం కూడా" అని చరిత్రకారులు కూడా చెబుతారు. "నెహ్రూ, ఎడ్వినా సాన్నిహిత్యానికి వారి నడుమ సాగిన లేఖలు అద్దం పట్టాయి. దాంతో అవి వెలుగు చూడకూడదని సోనియా భావించారు. అందుకే వాటితో పాటు అన్ని లేఖలనూ పీఎంఎంఎల్ నుంచి తరలించుకుపోయారు" అని బీజేపీ ఆరోపిస్తోంది. 'గ్యాంధీ%-%నెహ్రూ కుటుంబం' అంటూ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ అవకాశం దొరికినప్పుడల్లా పదునైన విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ లేఖల రగడ ఎంత దూరం వెళుతుందన్నది ఆసక్తికరంగా మారింది. సోనియా తరలించుకుపోయిన నెహ్రూ లేఖలన్నింటినీ తిరిగి ఇప్పించాలంటూ ఆమె కుమారుడు, విపక్ష నేత రాహుల్‌గాంధీకి పీఎంఎంఎల్ సభ్యుడు, చరిత్రకారుడు రిజ్వాన్ కాద్రీ డిసెంబర్ 10న లేఖ రాశారు. "అవన్నీ ఎడ్వినా, ఐన్‌స్టీన్, జేపీ, పద్మజా నాయుడు, విజయలక్ష్మీ పండిట్, అరుణా అసఫ్ అలీ, బాబూ జగ్జీవన్‌రాం, జేబీ పంత్ తదితరులకు నెహ్రూ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు. 1971లో ఇందిర వాటిని పీఎంఎంఎల్ (అప్పట్లో నెహ్రూ మ్యూజియం)కు అప్పగించారు. అవి పీఎంఎంఎల్‌లో ఉంటే స్కాలర్లకు, పరిశోధకులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. దాంతో నెహ్రూతో ఎడ్వినా సాన్నిహిత్యం ఆయన మరణించిన 80 ఏళ్ల తర్వాత మరోసారి తెరపైకి వచ్చింది. మిగతా లేఖల సంగతి ఎలా ఉన్నా గత చరిత్ర, బీజేపీ ఆరోపణల పుణ్యమా అని నెహ్రూ-ఎడ్వినా లేఖలపైనే అందరికీ ఆసక్తి నెలకొంది. "వాటిలో అంత గోప్యంగా ఉంచాల్సిన అంశాలేమున్నాయి? ఎందుకు వాటిని సోనియా తన ఇంట్లో దాచిపెట్టుకున్నారు? ఆమె బదులిచ్చి తీరాలి" అంటూ బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ డిమాండ్ చేయడం విశేషం. పార్టీ మరో అధికార ప్రతినిధి సంబిత పాత్ర కూడా సోమవారం ఏకంగా లోక్‌సభలోనే ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై సరైన చర్యలు తీసుకుంటామంటూ కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ బదులివ్వడం విశేషం. అనంతరం పాత్ర మీడియాతో కూడా దీనిపై మాట్లాడారు. "నెహ్రూ లేఖలు గాంధీ కుటుంబపు వ్యక్తిగత ఆస్తి కాదు. దేశ సంపద. వాటిని బయట పెట్టడానికి గాంధీ కుటుంబం వెనకాడుతుండటం ఎన్నో సందేహాలకు తావిస్తోంది. సరిగ్గా పీఎంఎంఎల్‌లోని లేఖల డిజిటైజేషన్ ప్రక్రియ మొదలు పెట్టే ముందే నెహ్రూ లేఖలను సోనియా తీసుకెళ్లారు. వాళ్లేం దాస్తున్నారో తెలుసుకోవాలని దేశం భావిస్తోంది" అన్నారు.

### 'గాఢమైన' బంధం

నెహ్రూ, ఎడ్వినా మధ్య నడిచిన లేఖలు ఇప్పుడు ఎవరికీ అందుబాటులో లేవు. అయితే ఎడ్వినా కూతురు పమేలా హిక్స్ తదితరులు వాటికి సంబంధించిన పలు విశేషాలను గతంలో పంచుకున్నారు. నెహ్రూ, ఎడ్వినా మధ్య 'అత్యంత గాఢమైన' బంధం కొనసాగిందని పమేలా తన పుస్తకంలో స్పష్టంగా పేర్కొనడం విశేషం! "నా తల్లి, నెహ్రూ పరస్పరం ఎంతగానో ప్రేమించుకున్నారు. ఒకరంటే ఒకరికి చెప్పలేనంత గౌరవాభిమానాలుండేవి. దీన్ని నేను ఎన్నోసార్లు గమనించాను. మా అమ్మ తానెంతగానో తపించిన ఆదర్శ సాహచర్యాన్ని పండిట్‌జీ (నెహ్రూ) రూపంలో పొందింది. అయితే వారిద్దరి మధ్య శారీరక బంధానికి అంతగా అవకాశం లేకపోయింది. నిత్యం తమను చుట్టుముట్టి ఉండే సిబ్బంది తదితరుల వల్ల ఏకాంతం దొరకడం గగనంగా ఉండేది. ఎడ్విన్ భారత్ వీడేముందు నెహ్రూకు ఓ ఉంగరమివ్వాలని భావించారు. తీసుకుంటారో లేదోనని చివరికి ఆయన కుమార్తె ఇందిరకు ఇచ్చి వెళ్లారు" అని పమేలా చెప్పుకొచ్చారు. నెహ్రూ తన వీడ్కోలు ప్రసంగంలోనూ ఎడ్వినాను ఆకాశానికెత్తిన వైనాన్నీ ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# నీటి కాలుష్యమే పొట్టన పెట్టుకుంది... వీడిన 350 ఏనుగుల మృతి మిస్టరీ



బోట్స్‌వానాలో 2020లో ఏనుగుల మూకు మ్మడి మరణం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఒకేసారి ఏకంగా 350 ఏనుగులు అనుమానాస్పద స్థితిలో మరణించడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమ య్యాయి. ఈ ఉదంతంపై లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధనలు జరిపింది. ఆ ఏనుగుల మరణాల వెనుక మిస్టరీ నాలుగేళ్లకు వీడింది. అడవిలోని నీటి గుంతలు కలుషితమవడమే ఏనుగుల మృతికి కారణమని అధ్యయన బృందం తెలిపింది. "సైనో బ్యాక్టీరియా విడుదల చేసిన సైనో టాక్సిన్లు నీటిపై విషపూరిత నురగకు కారణమయ్యాయి. అదే ఏనుగుల మరణానికి దారి తీసింది" అని వెల్లడించింది.

### వర్షాధారిత గుంతల వల్లే.

ఒకవాంగో డెల్టాలోని 6 వేల చదరపు కిలోమీట ర్ల పరిధిలో 20 నీటి గుంతలు కలుషితమైనట్టు అధ్యయనంలో తేలింది. ఆ నీటిని తాగాక 88 గంటల్లోనే ఏనుగులు చనిపోయినట్టు అంచనా వేసింది. అవి శాశ్వత నీటి వనరులు కావు. కేవ లం వర్షాధారిత గుంతలు. వాటివల్లే ప్రమాదం జరిగిందని అధ్యయన సారథి శాస్త్రవేత్త డేవిడే లోమియో చెప్పారు. చనిపోయిన ఏనుగులు వేర్వేరు వయసులవి. పైగా వాటి దంతాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. కనుక వాటిని వేటాడారన్న వాదన సరికాదు" అని తెలిపారు.

### ఆల్గే పెరుగుదలకు కారణం?

సైనో బాక్టీరియాగా పిలిచే నీలం-ఆకుపచ్చ ఆల్గే లో అన్నిరకాలూ విషపూరితం కావు. కొన్నిరకాల సైనోబాక్టీరియా నిలకడగా ఉన్న నీటిలో ఒక రకమైన ప్రాణాంతక ఆల్గల్ బ్లూమ్స్ (హెచ్ఏబి) ను ఉత్పత్తి చేస్తుంది. బోట్స్‌వానాలో 2019లో అస్సలు వానల్లేవు. 2020లోనేమో విపరీతంగా వానలు పడ్డాయి. "అధిక వర్షపాతంతో భూమి నుంచి భారీ అవక్షేపాలతో పాటు పోషకాల పునరుత్పత్తి విపరీతంగా జరిగింది. అదే ఆల్గల్ పెరుగుదలకు కారణమైంది" అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల భవిష్యత్తులో ఇలాంటివి తరచూ జరగవచ్చని హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల అతివృష్టి, అనావృష్టితో ఆఫ్రికా దక్షిణ భాగం వైరుధ్య వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటోందని వారంటున్నారు. "ఇదే నీటిపై ప్రభా వం చూపుతోంది. దాంతో జంతువులు విపత్కర పరిణామాలను ఎదుర్కొంటున్నాయి" అని తెలిపారు. అడవులు, పార్కుల్లోని నీటి వనరుల నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం చాలా అవసరమన్నారు.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతి అక్షరం..ప్రజా సమరం......!



## మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు : కవిత



**హైదరాబాద్, :** ఎమ్మెల్సీ కవిత శాసనమండలి మీడియా పాయింట్ వద్ద కీలక కామెంట్స్ చేసారు. మూసి ప్రాజెక్టు పై మెం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలభిస్తుంది. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వము ఆశ్రయించినట్లు నిర్ధిష్టమైన సమాచారం ఉంది మాకు అని ఆమె తెలిపారు. ఇక ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు. అలాగే డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ప్రజలకు పునరావసం కల్పించిన తరువాత ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలి. మూసి సుందరికరణకు పేదల ఇల్లు పోతాయిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపేశారు. ఎస్టీపిలు ఏర్పాటు చేసి మంచి నీటితో మూసిలో పారించాలని భవించాము. అయితే మూసి ప్రాజెక్టుకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు అని పేర్కొన కవిత.. మూసి పరివాహక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుంది అని స్పష్టం చేసారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై భూ కుంభకోణం ఆరోపణలు చేసిన పుట్ట మధు..!



**హైదరాబాద్,:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.. పలిమల మండలంలో భారీ భూ కుంభకోణం జరిగింది అంటూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తీవ్ర ఆరోపణలు చేసారు. మంత్రి తమ్ముడి కోసం 300 ఎకరాల భూకుంభకోణం చేశారని పుట్ట మధు పేర్కొన్నారు. 2008 ఏడాదిలో కమాలోద్దిన్ అనే వ్యక్తి ద్వారా పలువురు కాంగ్రెస్ నాయకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే అప్పటి రైతులు ఎదురు తిరిగి.. ఇప్పటివరకు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మంత్రి ఎస్సీ, ఎస్టీల భూములను 200 ఎకరాలు దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించరన్న పుట్ట మధు.. అప్పట్లో రైతులకు పాసు బుక్కులు కూడా ఉన్నాయి. కానీ పలిమెలలో బ్యాక్ వాటర్ రావడంతో అవి పనికిరాకుండా పోయాయి. మంత్రి తమ్ముని కోసం ఓ సిమెంట్ కంపెనీకి భూములను రిజిస్ట్రేషన్ చేశారు. జాగ్రత్తగా రిజిస్ట్రేషన్ ఎమ్మార్వో ఆఫీస్ లో కాకుండా దొంగ దారిలో దక్కన్ సిమెంట్ కి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు పుట్ట మధుకర్.

## షిప్ సీజ్ అంటూ పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు..!




**అమరావతి,:** గత నెల 29న సీజ్ ద షిప్ అని అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆదేశాలపై కలెక్టర్ కీలక వ్యాఖ్యలు చేసారు. షిప్ సీజ్ చేయడం కుదరదని ఇన్ డైరెక్ట్ గా చెప్పాడు కాకినాడ కలెక్టర్. ముందు షిప్ లో ఉన్న రేషన్ బియ్యం కిందకి దింపి తర్వాత లోడ్ చేస్తామని చెప్పిన కలెక్టర్.. రేషన్ బియ్యం కిందకి ఆన్ లోడ్ చేసిన తరువాత షిప్ పై నిర్ణయం తీసుకుంటామని చెప్తున్నారు. అయితే స్టెల్లా ఎల్ పనామా షిప్ లో12 శాంపిల్స్ సేకరించాం. ముందు షిప్ లో 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నాయి అనుకుంటే పరీక్షలు చేసిన తర్వాత 1320 టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్లు తేలింది. ఆ బియ్యం మొదట ఆన్ లోడ్ చేస్తాము. అసలు ఏ రైస్ మిల్లు నుంచి ఆ బియ్యం వచ్చాయో తేలాలి. ఆ లోడ్ సత్యం బాలాజీ అనే ఎక్సపర్టర్స్ కి చెందినది గా గుర్తించాం అని కాకినాడ కలెక్టర్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



**హైదరాబాద్,:** బీఆర్ఎస్ నేతల నిరసనపై సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు. బీఆర్ఎస్ ఎంఎల్ఏ లకు బేడీలు వేసాడు తప్పా కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదు. కేటీఆర్, హరీష్ దొరతనం మరోసారి బయటపడింది. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదు అని అన్నారు. అలాగే నిరసనల్లో కూడా తమ దురంకారాన్ని ప్రదర్శించారు. రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదు అని తెలిపారు. ఇక టిఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారు. కనీసం అప్పుడు అధికారుల మీద చర్యలు లేవు. కానీ ఇప్పుడు రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి గారు సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్ పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటి అని ప్రశ్నించిన ఆమె.. గతంలో వెల్ లోకి వస్తె సభ నుంచి సస్పెండ్ చేసేవారు. కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలనే వాళ్లు కాలరాస్తున్నారు అని సీతక్క పేర్కొన్నారు.

# పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు



**హైదరాబాద్:** శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు.క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్శిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికొలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్ )లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు. ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సొనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చి సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు.ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

# వివాదంలో ధన్‌ఖడ్



భారత 14వ ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ దేశ రాజకీయాల్లో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. 2022 ఆగస్టు 11న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆయన పాత్రపై అధికారపక్షం నుంచి అనేక ప్రశంసలు, విపక్షాల నుండి విమర్శలు రెండూ వ్యక్తమవుతున్నాయి. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, భారత రాజకీయం రంగంలో అగ్రశ్రేణి ఉపరాష్ట్రపతి పదవికి చేరుకున్న ఆయన జీవిత ప్రయాణం ప్రశంసనీయమైనది. అయితే రాజ్యసభ ఛైర్మన్‌గా ఆయన ప్రవర్తన, పనితీరు, ముఖ్యంగా పక్షపాత వైఖరి విమర్శకుల పట్ల చూపిన ప్రవర్తన సుదీర్ఘ చర్చలకు దారితీస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని కితానా గ్రామంలో 1951 మే 18న జన్మించిన జగదీప్ ధన్‌ఖడ్ సాధారణ రైతుకుటుంబంలో పుట్టి పెద్దయ్యారు. భౌతిక శాస్త్రంలోనూ, న్యాయశాస్త్రంలో విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన తన న్యాయవాద వృత్తి ద్వారా ప్రసిద్ధి చెందారు. సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్‌గా ఆయన పేరు గడించారు. 1989లో జనతాదళ్ తరపున జున్‌ఝును నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి రాజకీయ జీవితం కొనసాగారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించిన సమయంలో ముఖ్యమంత్రి మమ తా బెనర్జీతో తలెత్తిన ఘర్షణలు ఆయనను బిజెపికి పక్షపాతగా వ్యవహరించారే గానీ, రాజ్యాంగం ప్రకారం నిష్పాక్షికంగా నడచుకోలేదు. ఐ-రాజ్యసభ ఛైర్మన్‌గా జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి తగినట్లు అన్ని పార్టీలను సమ దృష్టితో కలుపుకుపోతూ సమతుల్యతను ప్రదర్శించాలి. కానీ ఆయన ప్రవర్తన, పక్షపాత ధోరణి, వివాదాస్పద, ఘర్షణ వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. ధన్‌ఖడ్‌పై ప్రధాన విమర్శ రాజ్యసభలో ఆయన తీరు చిత్రవిచిత్రంగా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్ష సభ్యులను మాటిమాటికి అడ్డుకోవడం, వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం, ప్రక్రియాపరమైన నియమాలను ఉపయోగించి చర్చలను మధ్యలోనే నిలిపివేయడం వంటి ఆరోపణలు చాలా ఉన్నాయి. ఇది రాజ్యసభ సమతుల్య స్వభావాన్ని దెబ్బతీస్తుందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా సభ్యులను కూడా ఆయన మాటలతో న్యూనతపరచేవారు. జయాబచన్ సభలో ధన్‌ఖడ్ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా పార్లమెంటు సభ్యుల పట్ల చులకన భావాన్ని చూపుతూ కామెంట్ చేయడాన్ని అధికార పక్ష మహిళలతో సహా, ప్రతిపక్ష మహిళా నేతలు తీవ్రంగా నొచ్చుకొని స్పందించారు. ఇలా విపక్ష నేతల పట్ల వ్యక్తిగతంగా, దురుసుగా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు చాలా సార్లు వివాదాస్పదం అయ్యాయి. చాలా మంది ఆయన మాటలకు బాధపడ్డారు. పదవికి తగిన హుందాతనాన్ని నిలబెట్టుకోలేకపోయారు అనే విమర్శలు విపక్షాల నుండి వచ్చాయి. ఆయన విమర్శలు అవమానకరంగా ఉంటాయి అని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది రాజ్యసభ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా పార్లమెంటరీ వ్యవస్థకు తగదని అనేకులు విమర్శిస్తున్నారు. మానసికంగా అసహనంగా ఉంటారు. తరచూ ఆవేశపడిపోతూ ఉంటారు. ప్రతి విషయంలో ఆత్రుత కనిపిస్తుంది. నలుగురి దృష్టిలో పడాలనే వాంఛ బలంగా కనిపిస్తుంది. ధన్‌ఖడ్ వాదనలో తరచూ వివాదాస్పద ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రతి విషయంలో తన వాదమే నెగ్గాలి అనే పంతం కనిపిస్తుంది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన ముఖ్యమంత్రి మమతతో వ్యవహరించిన ఘర్షణాత్మక తీరు ఇదే తరహాలో కనిపించింది. ఇప్పుడు అది రాజ్యసభ నిర్వహణలోనూ కొనసాగుతోందని విమర్శల అభిప్రాయం. రాజ్యసభ ఛైర్మన్‌గా ఉంటూ కూడా రాజకీయపరంగా, ఆయన బిజెపికి అత్యంత దగ్గరగా ఉండటం ప్రతిపక్షాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఒక రాజ్యాంగ పదవిని అధిష్టించిన నాయకుడు ఇలా పార్టీ విధానాలకు అనుకూలంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్టతను దెబ్బతీయగలదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ధన్‌ఖడ్ ప్రవర్తన భారత పార్లమెంటరీ వ్యవస్థలో వస్తున్న మార్పులను హైలైట్ చేస్తోంది. రాజ్యసభ చర్చలు ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని మరింత బలపరిచేలా ధన్‌ఖడ్ వైఖరి ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించిన తీరు విమర్శలకు గురవుతోంది. ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించడం, పార్టీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం అవసరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యసభకు అవసరమైన గౌరవం, సమతుల్యతను ఆయన పరిరక్షిస్తారా లేదా పార్టీ విధానాలకు మాత్రమే తలవంచుతారా అనేది ఆయన వారసత్వం నిర్ణయిస్తుంది. ఆయన వైఖరికి బాధలు పడిన విపక్షాలు చరిత్రలో మొదటిసారి అవిశ్వాస తీర్మానం కోసం నోటీసు ఇచ్చింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకులు దేశానికి అత్యంత అవసరం. ధన్‌ఖడ్ వ్యవహారం ఈ విషయంలో నిరంతరం ఆక్షేపణా దృష్టిని ఆకర్షించే అంశంగా మిగులుతుంది.

# ఈశాన్యంలో పర్యాటకానికి భారీ సవాళ్లు




పర్యాటకం నిస్సందేహంగా ప్రపంచంలో అతిపెద్ద, వేగంగా వృద్ధి చెందుతున్న పరిశ్రమ. ఆర్థిక అభివృద్ధి విస్తరణకు ఉద్యోగాల కల్పన ద్వారా ఆదాయం, పంపిణీలో అసమానతల తగ్గింపునకు పర్యాటకానికి గల సత్తాను గుర్తించి చాలా వరకు ప్రభుత్వాలు దానిని ప్రోత్సహిస్తుంటాయి. ఈశాన్య భారతంలో రెవెన్యూ సాధనకు, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ప్రధాన రంగంగా పర్యాటకానికి నిధులు సమకూరుస్తున్నారు. ఈశాన్యంలో ప్రతిపాదిత థాయ్ పెట్టుబడిలో ప్రధాన ప్రోత్సాహక రంగాల్లో ఒకటిగా పర్యాటకం స్థానం పొందింది. ఈశాన్యంలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు ప్రోత్సహించడం, 'లుక్ ఈస్ట్ పాలసీ' (ఎల్ఇపి తూర్పు వైపు దృష్టి) ప్రధానంగా ఆస్కారం ఇచ్చే ప్రాంతంగా ప్రచారం చేయడం అనే రెండు అంచెల లక్షాలతో కేంద్ర ప్రభుత్వం ఈశాన్యంలోని రాష్ట్ర ప్రభుత్వాలు విధానపరమైన పలు చర్యలు తీసుకున్నాయి. సర్క్యూట్లు, మార్కెటింగ్ పటిష్టత వంటి రాష్ట్రాల మధ్య, అంతర్ రాష్ట్ర పర్యాటక ప్రణాళికల సమన్వయానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యంతో ఈశాన్య రాష్ట్రాల పర్యాటక ఫోరమ్ (ఎన్ఇఎస్‌టి నెస్ట్)ను ఈశాన్య మండలి (ఎన్ఇసి) 2008లో ఏర్పాటు చేసింది. ఈశాన్య భారతంలోని విభిన్న సంస్కృతులు, భాష, కళ, సంగీతం, ఆహార్యం, పండుగలు, మతం, జంతుజాలం, వృక్షజాలం ప్రపంచం అంతటి నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. ప్రకృతి రమణీయకతకు అది పేరొందిన ప్రాంతం, ప్రపంచంలో సంపన్న జీవభౌగోళిక ప్రాంతాల్లో ఒకదాని మధ్యలో అది ఉంది. అది ఆర్థిక వనరుల ఖజానా కూడా. దానికి సాంస్కృతిక, జాతిపరమైన వారసత్వ సంపద ఉంది. దానితో అది పర్యాటకులకు ప్రీతిపాత్రమైన ప్రదేశం అవుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో ఆదాయం, ఉపాధి అవకాశాల కల్పనకు పర్యాటకానికి ఇతోధిక శక్తి ఉన్నది. ఈశాన్య భారతం కేవలం జంతుజాలం, వృక్షజాలం సమ్మిశ్రమంగానే కాకుండా జీవ వైవిధ్యంలో అసాధారణంగా సుసంపన్నం కావడం కూడా అందుకు కారణం. అంతేకాకుండా, ఈశాన్యంలోని వివిధ ప్రదేశాల్లో వన్యప్రాణి అభయారణ్యాలు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించగలవు. పర్యాటక పరిశ్రమ పరంగా ఆర్థిక అభివృద్ధికి విశేష అవకాశాన్ని కాపాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో ఈ రంగం ప్రాధాన్యాన్ని అన్వేషించడం ఒక సవాల్. ఈశాన్య భారతానికి సంబంధించి, ఈ ప్రాంతానికి సాంస్కృతిక వారసత్వ సంపద, ప్రకృతి రమణీయకతతో పర్యాటకానికి అపార అవకాశం ఉన్నప్పటికీ పర్యాటకం అభివృద్ధికి సరైన చొరవ ఇంత వరకు తీసుకోలేదు. ఈశాన్య ప్రాంతంలో పర్యాటక ప్రోత్సాహానికి ఒక సమీకృత దృక్పథం తక్షణావసరం. సమర్థమైన, సముచిత అనుసంధానం ఒక పర్యాటక ప్రదేశం అభివృద్ధికి ముఖ్యమైన అంశాల్లో ఒకటి. ఇందు నిమిత్తం, భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఆర్‌సిఎస్‌ఉడాన్ పథకాన్ని ప్రారంభించింది. అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రాంతీయ గగనయాన అనుసంధానానికి వీలు కల్పించడం/ పటిష్టం చేయడం దాని ప్రాథమిక లక్షం. దిగ్గజ ప్రదేశాలు సహా ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలకు అనుసంధానాన్ని మరింత మెరుగుపరిచే ధ్యేయంతో చాంపియన్ సర్వీస్ సెక్టార్ స్కీమ్ (సిఎస్ఎస్ఎస్) కింద సాధ్యత లోటు నిధుల భర్తీ (విజిఎఫ్) రూపంలో ఆర్థిక సహాయం అందజేయడానికి పౌర విమానయాన మంత్రిత్వశాఖతో పర్యాటక మంత్రిత్వశాఖ సహకరించుకుంటున్నది. అయితే, ఈ పథకాలు సరిగ్గా పని చేయడం లేదు. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్ సమీపంలోని పక్యాంగ్ విమానాశ్రయం 4646 అడుగుల ఎత్తులో గ్యాంగ్‌టక్‌కు దాదాపు 31 కి.మీ దూరంలో ఉన్నది. పక్యాంగ్ విమానాశ్రయం భారత్‌లోని అత్యంత ఎత్తైన ఐదు విమానాశ్రయాల్లో ఒకటి. అది ఈశాన్య భారతంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమైన తొలి హరిత విమానాశ్రయం కూడా. సిక్కిం రాష్ట్రంలోని ఏకైక విమానాశ్రయం అది. ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ఆర్భాటం గా 2018 సెప్టెంబర్ 24న ఆ విమానాశ్రయానికి ప్రారంభోత్సవం చేశారు. అయితే, దృశ్యమాన విమాన నిబంధనావళి (విఎఫ్ఆర్) విమానాశ్రయంగా ప్రణాళిక రచన, రూపకల్పన చేసినప్పటికీ తెలిసిన వాతావరణ పరిస్థితుల కారణంగా వాణిజ్య విమాన సర్వీసులకు అంతరాయం కలుగుతోంది. నిర్వాసితులైన స్థానిక గ్రామస్థుల ఆందోళన, విమానం తిరిగే ప్రదేశం సమస్యలతో పాటు ఆ దృశ్యమాన సమస్యల కారణంగా మొత్తం ప్రాజెక్టు వృథా ప్రయాసగా మారింది. పర్యాటకం అభివృద్ధికి అనుసంధానం ఒక ప్రధాన అంశం. కానీ స్థానిక సమాజాల ప్రమేయానికి అవకాశం కల్పించడం మరింత ముఖ్యం. పర్యాటక, పౌర విమానయాన శాఖ గణాంకాల ప్రకారం, గత మార్చి 31 వరకు సిక్కిం రికార్డు స్థాయిలో 2,90,401 మంది పర్యాటకులను స్వాగతించింది. వారిలో 2,56,537 మంది దేశీయ అతిథులు కాగా, 30,864 మంది విదేశీ సందర్శకులు. 2023 అక్టోబర్‌లో విధ్వంసకర ఆకస్మిక వరదల వల్ల అపారంగా నష్టపోయిన సిక్కిం అతిథేయ పరిశ్రమ పునర్నిర్మాణానికి ఈ పెరుగుదలను ఒక కారణంగా పేర్కొన్నారు. ఈశాన్య భారతం రమణీయకత అన్వేషణకు నదీ విహారయాత్రను ఒక విలక్షణ, విశ్రాంతికర మార్గం, ప్రకృతి ప్రేమికులు, సాహసాభిలాషులకు ప్రముఖమైన నదీ విహారయాత్ర ప్రదేశాలు అనేకం ఈ ప్రాంతంలో ఉన్నాయి. బ్రహ్మపుత్ర నదీ విహారయాత్ర పర్యాటకులకు బాగా ఇష్టమైనది. దీనిని ప్రపంచంలో అత్యంత రమణీయమైన నదీ విహార యాత్రల్లో ఒకటిగా పరిగణిస్తుంటారు. ఈ విహారయాత్ర అసోం మధ్య భాగంలో మిమ్మల్ని తీసుకువెళుతుంది. మీరు ఈ ప్రాంత వారసత్వ సంపదను అన్వేషించగలరు. తేయాకు తోటలు సందర్శించగలరు, స్థానిక జీవన విధానాన్ని అనుభవించగలరు. మీరు ఒంటికొమ్ము ఖడ్గమృగాలు, ఏనుగులు, పులులు సహా ఈ ప్రాంతంలోని సుప్రసిద్ధ వన్యప్రాణులు కొన్నిటిని మీరు చూడగలరు. ప్రపంచంలో అత్యంత సుదీర్ఘ నదీ విహారయాత్ర గంగా విలాస్. ఇది ఉత్తరప్రదేశ్‌లోని కాశీ నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని దిబ్రూగఢ్ వరకు ఉత్సుకత కలిగించే 3,200 కిమీ దూరం సాగుతుంది. గంగా విలాస్ నదీ విహార యాత్ర టిక్కెట్ ధర మొత్తం 51 రోజుల ప్రయాణానికి ప్రయాణికునికి రూ. 50 నుంచి రూ. 55 లక్షల వరకు ఉంది. రోజుకు గంగా విలాస్ విహారయాత్ర టిక్కెట్ ధర పర్యాటకునికి సుమారు రూ.25 వేల నుంచి రూ. 50 వేల వరకు ఉంది. లగ్జరీ విహారయాత్రను అంతర లగ్జరీ రివర్ క్రూజెస్ నిర్వహిస్తుండడం ఇందుకు కారణం. అటువంటి అధిక ధర పర్యాటక కార్యక్రమం స్థానిక ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయకపోవచ్చునని, ఉపాధి కల్పించకపోవచ్చునని విమర్శకులు అంటున్నారు. అటువంటి విహారయాత్ర సాధ్యతనూ ప్రశ్నిస్తున్నారు. నాగాలాండ్ పర్వతసానువుల్లో నడక నుంచి త్రిపురలోని పురాతన శిథిలాలను అన్వేషించడం వరకు ఈశాన్య భారతంలో విలక్షణమైన, సంప్రదాయేతర అనుభవాలు పుష్కలంగా ఉంటాయి. కొన్ని ఇతర సంప్రదాయేతర పర్యాటక విశేషాలు. ఎగువ అసోం అత్యంత నాణ్యమైన టీకి ప్రసిద్ధి, అది దిబ్రూగఢ్, తీన్‌సుకియా, జోర్హాట్ టీ ఎస్టేట్‌ల అన్వేషణకు సందర్శకులకు అవకాశం కల్పిస్తుంది. ఎగువ అసోంలో సందర్శించదగిన కొన్ని పాప్యులర్ టీ ఎస్టేట్‌లలో మనోహరి టీ ఎస్టేట్, మన్‌కోట్ట టీ ఎస్టేట్, నాందంగ్ టీ ఎస్టేట్, దెహింగ్ టీ ఎస్టేట్ ఉన్నాయి. దిబ్రూగఢ్ టీ ఎస్టేట్ అసోంలో ఉన్న చారిత్రక టీ ఉద్యానం. అది భారత్‌లోని అత్యంత ప్రాచీన టీ ఎస్టేట్‌లలో ఒకటి. దిగువ అసోం సుప్రసిద్ధ బార్పేట, గోల్పార తేయాకు తోటలు సహా పెక్కు టీ ఎస్టేట్‌లకు నెలవు. సందర్శకులు మార్గనిర్దేశక తేయాకు తోటల్లో పర్యటించవచ్చు, ఈ ప్రాంతంలోని టీ చరిత్ర తెలుసుకోవచ్చు, వివిధ రకాల టీల రుచి చూడవచ్చు. హల్మరి టీ ఎస్టేట్, మానస్ నేషనల్ పార్క్ కూడా దిగువ అసోంలో పాప్యులర్ పర్యాటక ప్రదేశాలు. అంబికానగర్ టీ ఎస్టేట్, భుబన్ లోయ టీ ఎస్టేట్ కచార్‌లో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. త్రిపురేశ్వరి టీ ఎస్టేట్, హీరాచెర్ర టీ ఎస్టేట్ త్రిపురలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. మావ్లిన్‌గోట్ టీ ఎస్టేట్, లకీర్‌స్యూ టీ ఎస్టేట్ మేఘాలయలో టీ పర్యాటకానికి పాప్యులర్ ప్రదేశాలు. ఇక తెమి టీ ఎస్టేట్ సిక్కిం రాష్ట్రంలో గల ప్రకృతి రామణీయకత గల తేయాకు తోట. ఆ తోట ఎక్కువ నాణ్యమైన టీకి ప్రసిద్ధి, సందర్శకులు తేయాకు తోటల్లో మార్గనిర్దేశక పర్యటనలు జరిపేందుకు అవకాశం కలిగిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. సందర్శకులు నేరుగా ఎస్టేట్ నుంచి టీ కొనవచ్చు, ఆన్‌సైట్ గెస్ట్ హౌస్‌లో బస చేయవచ్చు. టీ పర్యాటకం వృద్ధి చెందుతున్న పరిశ్రమ, సందర్శకులకు తేయాకు తోటల అన్వేషణకు అవకాశం కల్పిస్తుంది, వారు టీ తయారీ ప్రక్రియ నేర్చుకోవచ్చు, రకరకాల టీలను రుచి చూడవచ్చు. విలక్షణమైన, ప్రకృతి రమణీయకత ప్రదేశాలు అనేకం ఉన్నప్పటికీ దేశంలోని ఈశాన్య ప్రాంతం భారత్‌లో ఇప్పటికీ అత్యల్పంగా సందర్శిస్తున్న ప్రదేశంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేస్తున్నా, ప్రోత్సహిస్తున్నా, మార్కెటింగ్ చేస్తున్నా, రాష్ట్రాల్లో ప్రదర్శనలు, పర్యాటకం అభివృద్ధి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత పత్రం భారత ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకాన్ని పరిశీలిస్తోంది.

పర్యాటకుల రాక అసోంలో అధికంగాను, నాగాలాండ్‌లో తక్కువగా ఉన్నట్లు విదితం అవుతోంది. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో పర్యాటక రంగాల వాటా అసోంలో అధికంగా ఉన్నది.పర్యాటకుల రాక వృద్ధి రేటుకు సంబంధించినంత వరకు అరుణాచల్‌ప్రదేశ్‌లో వృద్ధి రేటు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 55 శాతం అధికంగా ఉన్నది. పర్యాటక జనాభా సాంద్రత (డిటిపి), తలసరి పర్యాటకుల రాక (పిసిటి) సిక్కింలో వరుసగా 101.57 శాతం, 1.19 శాతం అధికంగా, నాగాలాండ్‌లో 1.35 శాతం, 0.01 శాతం కనిష్ఠంగా ఉన్నాయి. ఈశాన్య పర్యాటకం అభివృద్ధికి, రాష్ట్రాల మధ్య సమానంగా లేని ప్రదర్శనకు ప్రధాన అవరోధాలు అనేక ఈశాన్య రాష్ట్రాల్లో తగినన్ని నిధులు లేకపోవడం, మౌలిక వసతులు, రవాణా కొరత, ప్రత్యామ్నాయ రవాణా వనరుల కొరత, మార్కెటింగ్, సరిహద్దు సమస్యలు, ఉగ్రవాద ప్రభావం, పర్మిట్ వ్యవధి, ఇన్నర్ లైన్ పర్మిట్. పర్యాటకం అభివృద్ధి కోసం అవరోధాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.